R.No.M 3152. Estd. 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 32 | శుక్రవారం - 9-8-46 - నెల్లూరు. | వెల 0—1—6

ఆగష్టు తొమ్మిది

భారత స్వాతంత్ర్య సమర దినోత్సవము.

దేశములోని వాతావరణమును గమనించవలెను. అహ్మదాబాదు, ఉత్తరదేశ ఇద్దిహీనమైన అల్లరులు జరుగుచున్నవి. అందేవ్వరూ చూపెడి నాటకములో సత్యాగ్రహవిత్వము మాపజాలుచున్నది. సత్యాగ్రహము జరుగునప్పుడు ఉద్యమము — సాధనముల స్వామ్యమైయుండవలెను. సాధన హింసారహితంగావున్నా ఉద్యమము అస్పష్టంగానున్నది. తపాలాసమ్మె మంచిదే అనుకున్నా స్వపాసప్రతిస్పందన వివేకంతో చూచుకొనియున్నదా? ఇట్టి పరిస్థితులలో హర్తాళము జరిపించటము దుర్గములకు ప్రోత్సాహమిచ్చుటయే. అల్లరి స్వాతంత్ర్యానికి దారితీయదు. ఎన్నివిధాల ఆలోచించినా ఆగష్టు 9 వ హర్తాళంజరపరాదని నాఅభి. కాంగ్రెస్‌ఆర్యజీవి సంహాపకారం ఆలోచన శాంతంగా, గౌరవంగా, సక్రమంగా ఉత్సవాకుల జరుపవలెనని కోరుచున్నాను.

—మహాత్మాగాంధీ.

ఆగష్టు విప్లవ ఫలితం.

"కొత్తపల్లి పున్నయ్య"

1942 ఆగస్టు విప్లవము భారతజాతీయ పోరాటములలోకెల్ల మిక్కిలి ప్రాముఖ్యమైనది. స్వర్ణాక్షరాలతో లిఖించాల్సిన విప్లవము. ప్రపంచ విప్లవ చరిత్రలో అమెరికా స్వాతంత్ర్యపోరాటము, ఫ్రాన్సు, రష్యాల విప్లవాలెట్టి స్థానమాక్రమించుకొన్నవో భారతీయ ఆగస్టు విప్లవముకూడ అట్టి ప్రముఖస్థానమాక్రమించుకోగలదు.

భారతదేశములో అట్టి చరిత్రాత్మకవిప్లవము జరుగుతుందని ప్రపంచప్రజలుకాదు భారతీయులైనను ఒక్కనాడూ ఊహించలేదు. మహాత్మాగాంధీ "క్విట్ ఇండియా" వినాదము, విప్లవాత్మక ఆగస్టుతీర్మానం, గాంధీజీ, నెహ్రూ, ఆజాద్ మున్నగు జాతీయనాయకుల ఆకస్మిక అరెస్టులు దేశాన్ని ఉజ్జ్వాలయాగించివేశాయి. ఉద్రేకపరిచాయి. ఒకకార్యక్రమ మిచ్చుటకుగాని, ఒకమార్గము చూపుటకుగాని నాయకులు లేకపోయారు. స్వాతంత్ర్య పిపాసతో తహతహలాడిపోయిన భారతీయులు తమకు కార్యక్రమముకై ఉవ్విళ్ళూరుచుండిరి. "చావో బ్రతుకో (Do or Die) యీపోరాటములో తేల్చుకోవాలనే" విప్లవాత్మక సినాదము ప్రతి భారతీయుని చెవిలో మార్మ్రోగిపోయింది. తనధర్మాన్ని నెఱవేర్చుకొన వ్యక్తులయారు ప్రతిభారతీయుడు. 1920 సంవత్సరము నుండి నాటివరకు జరిగినపోరాట కార్యక్రమాలు పునస్మరణచేసుకొని ప్రచండ విప్లవకార్యక్రమాలతో బలవంతపు ప్రభుత్వ నిర్మూలనకై పూనుకొన్నారు భారతీయులు.

ప్రభుత్వము తనకుండే మారణశక్తి అన్నిటితో విప్లవాన్నణచుటకై దారితెంచింది. ఎరస్టుచేయుటతో సరిపోలేదు. లాఠీప్రయోగాలతో ఆగిపోలేదు తుపాకీగుళ్లు, మరతుపాకులు, బాంబులను ప్రేల్చుటతో విరమించలేదు. టియర్‌గేస్‌ను ప్రయోగించటముతో తగ్గలేదు. రైతులను వేలాదారు. స్త్రీలను హింసించారు. సాముదాయక జరిమానాలను విధించారు. శిక్షలు విధించక నెంలతరబడి సబ్‌జైళ్ళలోనే దేశభక్తుల నెంచటినో ఉంచారు కఠినశిక్షలు విధించి వేలాదివీరులను జైళ్లలో త్రోశ్చారు. వారికి రాళ్లు రప్పలతోకూడిన అన్నపుముద్దలే ఆహారముగ పెట్టారు. వైద్యసహాయ మేమీలేదు. జైళ్ళలో లాఠీచార్జీచేసారు. తుపాకులుకాల్చారు ప్రభుత్వపు పైశాచిక నిర్బంధవిధానము, సకలబలము ప్రజలహృదయాల్లో రగుల్గొనియున్న స్వాతంత్ర్యాగ్నిని చల్లార్చగలదా!

విప్లవవీరులు పోలీసుస్టేషన్లు,పోస్టాఫీసులుపట్టుకొన్నారు రైలుపట్టాలు పీకివేశారు. తంతితీగెలు త్రెంచారు. విద్యార్థివీరులు విద్యాలయాలను విడిచారు. సి. భవిద్యార్థి హెముకలాని, యు. పి. విద్యార్థి రాజనారాయణమిశ్రా ఉరికంబాలెక్కారు. కోర్టులదగ్గర, సారాషాపులదగ్గర పికెటింగులు జరిగాయి. జైళ్లన్నీ నింపివేయబడ్డవి. రక్తము కాల్వలైపారింది

కాని విప్లవము నిర్మాణయుతంగా, ఒకక్రమములో కొనసాగలేదు. పైనుండి క్రిందివరకు ఒక క్రమశిక్షణతో విప్లవము నిర్వర్తింపబడలేదు. దేశవ్యాపిత సమ్మె జరగలేదు. శిస్తు నిరాకరణోద్యమముకూడ విజయవంతముగ కొనసాగలేదు సైనికసహకారం, పోలీసుసహకారము లేకపోయింది. కావున విప్లవం తన ఆశయాన్ని నెఱవేర్చుకోలేకపోయింది. ప్రభుత్వ పరిపాలన ఆటంకపఱుపబడింది. కాని ప్రభుత్వాన్ని తొలగించలేకపోయాము. ప్రభుత్వము పటుకస్థాలకు లోనయిందేకాని నిర్మూలనకాలేదు.

ఆగస్టువిప్లవము విజయము పొందలేకపోయినా స్వాతంత్ర్యోద్యమ గమనాన్ని హెచ్చింపజేసింది. స్వాతంత్ర్యేచ్ఛను దేశములో వ్యాపింపజేసింది. స్వాతంత్ర్యపోరాట ఉత్సాహాన్ని యినుమడింపజేసింది. కార్యదీక్ష పట్టుదలను దృఢపఱచింది ప్రపంచప్రజలను విభ్రాంతులనుజేసింది ప్రపంచ ప్రజల సానుభూతిని, మన్ననలను భారతదేశము పొందగలిగింది. వలసదేశాల నాయకత్వాన్ని భారతదేశానికి కలుగజేసింది. బర్మా, మలయా, సింగపూరు, ఇండోచైనా, డచ్‌ఇండీసు, ఇరాన్ ఇరాక్, ఆఫ్రికా ప్రజలలో ఆశాజ్యోతిని వెలిగించింది. మన్య ప్రాచ్యప్రజలకు వ్యక్తిత్వాన్ని, మనోబలాన్ని, ఐలదర్పాంను కలుగజేసి, స్వాతంత్ర్య పోరాటమార్గాన్ని చూపింది.

నేడు భారతదేశములో వ్యాపించియున్న అపూర్వ రాజకీయచైతన్యము, అంతులేని స్వాతంత్ర్యపిపాస ఆగస్టు విప్లవ పరిణామే. ఉరికంబాల నెక్కనున్న జాతీయసేవం వీరులకు కారణము ఆగస్టు విప్లవమువలన కలిగిన రాజకీయ సంచలనమే. జైళ్లలో నుండే నాయకుల శిక్షాపరిపేయుటకుంచేసేతప్ప విడుదలచేయమని బిగించుకకూర్చున్న ప్రభుత్వము గత్యంతరములేక నాయకులను బేషరతుగ విడుదలచేసి స్పెషల్‌ట్రెయినులపై, విమానములపై నాయకులను విహారకొండలపైకి తెప్పించుకొని "మరలిపొండి, మన్నించండని" వైస్రాయి బాపురమన్నాడంటే అగస్టువిప్లవము యొక్క ప్రతిభేగదా! అమాత్యరాయబారాలకు, నేటి ప్రజాపరిషత్తు మేర్పడనుండుటకు ఆగస్టువిప్లవ ప్రభావమేకదా!



అగష్టు తొమ్మిది: చరిత్రాత్మక పర్వదినము. ప్రశాంతంగా వుత్సవాలుజరపండి. నిర్మాణకార్యక్రమం అమలుపర్చండి

—రాష్ట్రపతి, నెహ్రూ.

జిల్లాబోర్డులు, మున్సిపాలిటీలు

ఎన్నికల వివరాలు.

జిల్లాబోర్డులకు, మునిసిపల్ కౌన్సిలుకు రాబోయే సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో ఎన్నికలు జరపవలెనని మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించారు.

మున్సిపల్ కౌన్సిళ్ళలో:–ఓటర్ల జాబితాల ప్రకటనకు ఆఖరుతేది సెప్టెంబరు రెండు: నామినేషన్లు అందజేయుటం సెప్టెంబరు తొమ్మిది వది, పదకొండు నామినేషనల తనిఖీ సెప్టెంబర్ 12 సిసరైన నామినేషన్ల ప్రకటన అపీళ్ళు లేనియెడల, సెప్టెంబరు 16. అపీళ్ల సెప్టెంబరు 20

ఓటింగు తేదీ అక్టోబరు 20 లెక్కింపుట అక్టోబరు 3.

జిల్లాబోర్డులు రెండు వర్గాలుగా విభజింపబడ్డవి మొదటివర్గం:- విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, కడప, కర్నూలు, ఉత్తర ఆర్కాట్, చెంగల్పట్, తంజావూరు, మధుర, కోయంబత్తూరు, దక్షిణ కనరా.

వీటి ఎన్నికలు ఈ విధంగా జరుగుతాయి. ఓటర్ల జాబితాల ప్రకటన, ఆగస్టు 27; నామినేషన్లు దాఖలు సెప్టెంబరు 13,14; నామినేషన్ల తనిఖీ సెప్టెంబరు 16: అపీళ్ళు లేనియెడల సిసరైన నామినేషన్ల ప్రకటన 20 వ తేదీ, అపీళ్లవున్నయెడల 24 తేదీ. ఓటింగు అక్టోబరు 15; ఓట్లు లెక్కింపుట అక్టోబరు 16.

రెండవవర్గంలో తూర్పుగోదావరి, కృష్ణ, నెల్లూరు చిత్తూరు, బళ్ళారి, అనంతపురం ఇతర తమిళజిల్లాలు.

వీటి ఎన్నికలకు ఓటర్ల జాబితా ప్రకటనకు ఆఖరు తేదీ సెప్టెంబరు 5 నామినేషన్లదాఖలు సెప్టెంబరు 23, 24 తేదీలు: నామినేషన్ల తనిఖీ 26 వ తేదీ. సిసరైన నామినేషన్ల ప్రకటన అపీళ్లు లేనియెడల సెప్టెంబరు 30; అపీళ్ళు ఉన్నయెడల అక్టోబరు 30 ఓటింగు అక్టోబరు 21. ఓట్లు లెక్కించుట అక్టోబరు 22.

హైదాబాదు హిందూమహాసభవారు సత్యాగ్రహారంభం చేశారు

హైదరాబాదు సంస్థాన హిందూమహాసభవారు రాజ్యాంగ సంస్కరణలు హిందువులకు చాలాఅన్యాయంచేసినవని తమ అసమ్మతిని బాహాటముగా ప్రకటించినారు. వారు సత్యాగ్రహమును ప్రారంభించినారు. గుల్బర్గాలో అది ప్రారంభమైనది. అక్కడ చెన్న బసవేశ్వర దేవాలయముపై కలశమును స్థాపించకుండా ప్రభుత్వంవారు అనేక సంవత్సరములనుండి ఆంక్షపెట్టినారని కలశంపెట్టితే దేవాలయము హజరత్‌బందే నవాజ్ దర్గాకంటే యెత్తుగానుండునని నిషేధించిరనీ అది అన్యాయమనీ దానిపై కలశమును స్థాపింతుమని హిందూమహాసభవారు ఒక దళమునుపంపిరి. ఆదళాన్ని అరెస్టుచేసిరి. మరొక దళమును మళ్ళి పంపిరి. వారినికూడా పోలీసువారు అరెస్టుచేసిరి.

ఉస్మానాబాదులోను, రాయచూరులోను సత్యాగ్రహము ఆరంభమైనదని తెలియవస్తున్నది.

సోమయ్యపంతుల వుద్యోగ విరమణ

ఉన్నతవ్యక్తి. హైకోర్టు న్యాయమూర్తి వి. సోమయ్య పంతులుగారు 60 సం॥ వయసు వచ్చినందున ఉద్యోగ విరమణచేశారు. వారు గోవిందరాజాచార్యులు పదవిని స్వీకరించారు.

మూలవ్యాధి - భగందరాలు

ఎంతకాలమునుండివున్నా, ఏ పరిస్థితిలోనున్నా అపరేషను లేకుండా సులువుగా, గ్యారంటీగా చికిత్స చేయబడును.

డాక్టరు ధనంజయనాయుడు,

(Piles Specialist)

శిఖరంవారివీధి - నెల్లూరు.

9000 కేసులు నయమైనవి

టాన్సినాల్



కత్తికోతలేని మందు

40 రోజులకు రు 9. 20 రోజులకు రు 6.

టాన్సినాల్ అన్ని మందులషాపుల్లో అమ్మబడును.

టాన్సినాల్ లేబరేటరీ,

68, గోవిందప్పనాయకవీధి, జి.టి. మద్రాసు

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. ఏగుణ పథ్యమవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు (పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.



తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడడం చాలా వెర్రితనం"

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయే గాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహరి మాత్రమే. శ్వాసహరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గుపోయి, శ్వాసధారాళమగుటయేగాక, జీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నడుము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొదలగు గుండెజబ్బులకు శ్వాసహరి (పీలిరంగు ప్యాకెట్టు) ను వాడుడు. మలబద్ధకము, పురిటిశేషులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగువారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్టు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను, 3, 6, 12 డొస్సుల సైజులలో, రు 3-6-0, 5-12-0, 10-0-0 ల ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—

మెసర్సు: అప్పా & కో. చైనాబజారురోడ్డు,
,, శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, రంగుచెట్టివీధి
,, అమృత రత్నాకర ఫార్మసి. గోవిందప్పనాయకవీధి.

తయారుచేయువారు

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



లోకాభిరామాయణం

★ ప్రభుత్వానికి డబ్బుకావాలంటే మోటార్ సర్వీసు నడపాలి.

దొరలకు పత్రికాధికారం కొత్తులకు పత్రికారచన.

★ ఏలూరు సభలో కలనల్ రాజుగారి అభిభాషణ.

అజన్మాంతం మనిషిని కాపాడాల్సింది ప్రభుత్వమే.

—మండి జగన్నాథం

ప్యూర్గ మద్యనిషేధం కావలెనా? ఇంకా ఇతర ప్రజోపయోగ విధానాలు అమలుజరగవలెనా? మంచిదే. కాని ఇన్నింటికీ సర్కార్ ఖజానాలో పైసా సంచవద్దూ? వుండవలసిందే. కనక డబ్బుసంపాదించేమార్గాలు వెతుకుదాం.

మొదటిది: మోటార్‌సర్వీసును సర్కార్ నడపాలె. వర్కర్లను, ప్యాసెంజర్లను నానా హైరానీ జేసి ఓనర్లు లక్షలు, కోట్లు గడిస్తున్నారు. జి. డి. నాయుడు, సుందరం అయ్యర్‌వంటి తెలివిగలవారిని మేనేజర్లుగాపెట్టి, సర్వీసులు నడిపితే, సర్కార్ బొక్కసం నిండుతుంది. వర్కర్లు, ప్రయాణీకులు, వ్యాపారులు సుఖపడుతారు. ఓనర్లలో ఒక జి. డి. నాయుడు, సుందరయ్యర్‌వుంటే ప్రజలకువచ్చే లాభంకన్నా, అటువంటి సమర్థుల నైపుణ్యాన్ని సర్కార్ సర్వీసులో సమీకరించగల్గితే, ప్రజాప్రభుత్వపు కార్యక్రమం వన్నెకువస్తుంది.

పత్రికలంటే పత్రికలుకావు. ప్రభుత్వాలను నిల్పగలవు, వాటిని ఇవి కూలద్రోయగలవు. తమ అభిప్రాయాన్ని ప్రజాభిప్రాయంగా చిత్రించి, తమాషా చేయగలవు. ఇటువంటి సాధనాలు అనేకం విశేషించి కొలదిమంది చేతిలోవుంటే, వారుపాడిందేపాట, ఆడిందేఆట అవుతుంది. అందువల్ల, బ్రిటన్‌లో లేబర్‌పార్టీరాజ్యం వచ్చినతర్వాత ధనాఢ్యవర్గముల కీలకస్థానమగు పత్రికాస్థావరంపై దాడిజరుగుతున్నది. ఇది అవసరం, అత్యవసరం. అక్కడేకాదు, ఇక్కడకూడా.

టైమ్సు ఆఫ్ ఇండియా నేడు టైమ్సు ఆఫ్ డాల్మియా. మద్రాస్‌మెయిల్, హిగిన్‌బాథమ్సు దొరలవికావు. మువ్వాతికపాలు అవి నల్లదొరలపాలైపోయినవి. ఢిల్లీ "హిందూస్థాన్‌టైమ్సు" పాట్నా "సెర్చ్‌లైట్" అలహాబాద్ "లీడర్" కాన్పూరు "వయనీర్" ఇంకా అనేకపత్రికలు బిర్లాగ్రూపు వశమైనవి. "స్టేట్స్‌మన్" కలకత్తా, నేడో రేపో బిర్లా—డాల్మియాలలో ఒకగ్రూపు వశమైపోతుంది.

స్వతంత్రభారతం ఈగ్రూపులను హద్దులోవుంచకపోతే సామాన్య మానవునికి దూరమైపోతుంది క్రమేపి తెల్లదొరలకు బదులు నల్లదొరలు మిగిలిపోతారు. ఇటువంటి పరిణామం పూర్తిగాకుండా, మనం చేయికట్లలో కనిపెట్టవలెను. బ్యాంకులు, ఇన్సూరెన్సుకంపెనీలు సర్కార్ వ్యవహారాలు కావలెను. అదేవిధంగా పత్రికల స్థాపన సమర్థులందరికీ సులభసాధ్యం కావలెను. ఇందులో దొరలు-తొత్తులు తయారుకారాదు.

'దొర'లకు పత్రికాధికారం, 'కొత్త'లకు పత్రికారచన శాశ్వతమైతే, ఈవృత్తి కడగు వసుపు వృత్తికంటేనీచంఅవుతుంది. అమెరికాలో విశేషించి కీపివని అంతేఅయింది. రష్యాలో పార్టీవృత్తిగా ఇది పరిణమించింది. ఈరెండు పద్ధతులలో మనకు ఏదీవద్దు. ఇది దేశానికి, లోకానికీ ఉపకరించే స్వేచ్ఛావృత్తికావలెను.

బ్రిపాకాలో పూర్వం పాలిష్అన్నం తినడం నేరంగా కాసిందారని కర్నల్‌రాజుగారు ఆగస్టు 5 తేదిన ఏలూరుకళాశాల విద్యార్థిసభలో ప్రసంగవశంగ అన్నారు. ఆజాద్‌హిందు మొదట్లో జపాను ఉపయోగించుకోవాలనిచూస్తే, పేరివచ్చింది, జపానును విని యోగించుకుందామని ఆజాద్‌హింద్ ఉద్యమకర్తల తలంపుగావుండె. చివరకు సుభాషచంద్రబోసు రాకవలన చిక్కుడుతీరి, కార్యం సానుకూలమైనదని కర్నల్‌రాజుగారుచెప్పినారు. సయున్సును త్రోసివేయవద్దనీ, విజ్ఞానాన్ని అభ్యుదయకరంగా వినియోగించాలనీ, అటంబాంబును భయపడి లోకాన్ని వెనక్కునెట్టేప్రయత్నం చేయరాదనీకూడా ఆయన ప్రబోధించారు.

పుట్టినప్పటినుంచి, చచ్చిపోయేవరకు మనిషిని కాపాడవలసింది ప్రభుత్వబాధ్యత—శ్రీ వి. వి. గిరి. ఈయనగారిమాట తు. చ. తప్పకుండా స్వీడెన్‌లో అమలుజరగబోతున్నది. ఆదేశపు ప్రజాసౌఖ్యరచనా మంత్రి గుస్టావ్‌మోలర్ వేసిన 100 కోట్ల క్రౌనుల పథకం పార్థకమైతే 1950 లో స్వీడెన్‌ప్రజలంతా 'గిరిగారి రాజ్యం'లోవుంటారు. నిర్ధలకీతం. వైవాహికజీవనం, శిశుపోషణ, ఉదరపిమిత్తం కృషి మానవమాత్రులకు మోయలేని బరువులైతే, బ్రతుకే భారమైపోతుంది.

హాయినిచ్చే జీవనాన్ని ప్రజలకు గ్యారంటీచేయడమే స్వీడిష్‌పథకపుసారాంశం. వివాహితులైన పేదచిన్నవాండ్లకు స్వగృహ నిర్మాణంకొఱకై 2,000 క్రౌనులఋణం లభ్యంకాగలదు (ఇదివరకు 1600 క్రౌనులే కాంక్షణచేసేవారు). ఉచితంగా భోజనం, పాలు సప్లయిఅయ్యే బిడ్డల తరగతులను విశాలతరం జేయాలని సంకల్పమున్నది. ఈపొకర్యం పొందగల వారికుటుంబాల ఆదాయం ఒకటేగాదు నిర్ణయాధారం. బాలబాలికలు అసమయానికి ఇంటికివెళ్ళి వేడిఅన్నం తినిరాగలరా అన్నది ప్రశ్న. ఇంటికి వెళ్లడానికి రావడానికి ప్రయాణంఖర్చు ఎంతఅవుతుందిఅనే అంశం విచారణీయమే. వివాహితులైన చిన్నవాండ్లకు స్వగృహ నిర్మాణంకొఱకై సర్కార్ తనఖా హామీనిచ్చివుండే పద్ధతికూడా ఒకటున్నది స్త్రీలు ప్రసవానికిముందు, తర్వాత అలవెన్సులుపొందుతారు. చక్కనిచికిత్సను కనడానికి స్వీడెన్‌లో పది షిల్లింగులకన్న ఎక్కువ ఖర్చుకాదు. బాలబాలికలు ఎదిగివస్తుంటే, ఎప్పటికప్పుడు వారికి సహాయపడుతూవుండడం సర్కార్‌ధర్మం.

మాతృభాషలోనే చదువుచెప్పండి

మాతృభాషలో విద్యాభ్యాసము చేయుటలోని తత్కృష్టత పరభాషద్వారా ఎన్నటికి లభించదనే విషయాన్నిగురించి ప్రత్యేకించి చెప్పవలసింది ఏమీలేదు. మాతృభాష ప్రాముఖ్యతనుగురించి మహాత్మగాంధీ, రవీంద్రనాథటాగూరు అనేకపర్యాయములు వ్రాసియున్నారు. "సార్జంట్ నివేదిక "కూడా మాతృభాషద్వారా విద్యగరపబడడం అవసరమని తెల్పింది.

ప్రజాప్రతినిధులైనమంత్రులు అధికారంలోకి వచ్చియున్నారుకాని, ఈ మాతృభాషాసమస్య, మరల తలయెత్తింది. హైస్కూళ్లలోపాటు, కాలేజీల్లోకూడా మాతృభాషద్వారానే చదువుచెప్పడుట అవసరమనే విషయము మన విద్యాశాఖామంత్రి అవినాశలింగం శెట్టిగారు తెలుసుకొని, అందుకు ముముక్షతవహించుట సంతోషప్రదమైన విషయము. కాని "ఒక్కొక్క కాలేజి అధికారిని ఒప్పిస్తూపొమ్మే విధానం" ఎంతమాత్రం లాభదాయకం కానేరదు. కళాశాల అధికారులు ఒప్పుకోనంతమాత్రాన పరభాషలోనే చదువుచెప్పవలసిందేనా? సంయుక్తరాష్ట్రంలో మంత్రివర్గంవారు చేయగలిగినపని మనవారు చేయజాలరా? ఆ రాష్ట్రంలో ఈసంవత్సరమే కొన్ని విశ్వవిద్యాలయాల్లో, అనేక కళాశాలల్లో, అచ్చటి మాతృభాషలైన హిందీ, ఉర్దూ భాషలద్వార చదువు చెప్పుడటం ప్రారంభమైంది. వచ్చేయేటికి అన్నికోర్సులు మాతృభాషద్వారానే గరపబడనున్నవట.

కాబట్టి మన మంత్రివర్గమువారు ఈ విషయమై తగుచర్యతీసుకొని, 1947 జూలైనుండియైనా కళాశాలల్లో వివైనశాస్త్రాలన్నీ మాతృభాషలో చెప్పించే ఏర్పాటు కట్టుకొనవలసియున్నది. దేశాన్ని ప్రజాస్వామికానికి తయారుచేసే మంత్రాంగంయొక్కబాధ్యతనుగురించి చెప్పవలసినదేమిలేదు.

వి.ఆర్. కాలేజి నెల్లూరు } పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి. అర్థశాస్త్రోపన్యాసకుడు

భారతదేశ ఆహార క్షామంతో రష్యా రాజకీయ చదరంగం

"ఆహార పదార్థాలను యితర దేశాలకు పన్లయిజేసేస్థితిలో రష్యా యీనాడులేదు.... ఐనా భారతదేశానికి ఆహారపదార్థాలు పంపాలనే రష్యా ఉత్సాహం.... ఐతే తను పంపించే ఆహారపదార్థాలు సక్రమంగా భారత ప్రజానీకముకు లభించునట్లుగా ఆ దేశానికి నమ్మకం చిక్కాలి. అట్టినమ్మకం చిక్కేరీతి భారత ఆహారసంపకం విధానం వుండాలి.... అప్పుడే రష్యా భారతదేశానికి ఆహారపదార్థాల పంపగలదు.

కామ్రేడ్ డాంగే మాస్కోలోపల్కిన మాటలివి, వెనుక ఒకసారి ఆహారం దగ్గరగూడా రష్యాకు రాజకీయాలేఅని నేను వ్రాసినదానికి యింకవేరే నిదర్శనాలవసరంలేదు. ఇదొక్కటిదాలు భారతదేశ ఆహారక్షామంతో, రష్యా రాజకీయచదరంగం ఆడుతున్నదనటానికి!

భారతప్రజలకు తనుపంపే ఆహారపదార్థాలు సరిగా ప్రజలకు లభిస్తున్నాయని రష్యాకు సర్టిఫికెట్ యివ్వగలవారు రష్యన్ మానసపుత్రులే. వారి సర్టిఫికేట్లనుమాత్రమే రష్యాగుర్తించగలదు. అవిధంగా భారత ఆహారక్షామమును పురస్కరించుకొని, అడుగున పడిపోయిన కమ్యూనిస్టుపార్టీని జుట్టుపట్టుకొని పైకిలాగాలని ప్రాకులాట అన్నమాట! ఇది కరువు మాటేప్రజల ప్రాణాలతో చెలగాటంగాక మరేమంటారు?

రష్యా మాట వింతగ వేసిది. వెనుక బోల్షోవరల సంఘంవారు రష్యన్ అక్రమిత తూర్పు యూరప్ దేశాలకు అన్నవస్త్రాలు తమే స్వయముగ పంచేయేర్పాట్లు. అన్నిచోట్లలో మాదిరిగానే—చేస్తామంటే "అవప్పుడుదకవు. నాపిలుభది దేశంలో నీపెవరిని యూపెత్తనం చెయ్యటానికి నా ఏయిందీ ప్రాంతంలో అన్నంపెట్టినా, మాట్లినా నేనే చెయ్యాలి నీవు చెయ్యటానికి హక్కులేదు. నీకా అర్హతలేదు" అని గద్దించి "నీవు పంపించే ఆహారపదార్థాలు పన్నిగాఅంతా సహాయము నాకువప్పగించు నేనే పంపకంచేస్తా"నని బెదిరించి సాధించుకున్నది.

అందువల్లనే "రష్యాభల్లూకం" అని ప్రాశ్చాత్యులు దాపిస్తున్నారు. పాశ్చాత్యులు మాత్రసామ్రాజ్యవాదం అని బాహాటంగానే అంటున్నారు.

—కోలనార్.

వైద్యం

స్వస్థవృత్తము

పులుగుండ్ల నరిసింహశాస్త్రిగారు, ఆయుర్వేదాచార్య.

దేశకాలపరిస్థితుల్ దెలిసి, తత్ర
దుచితమగునట్లు లఘ్ననీరకముల
గాని, పేరోండ్రుదవములగాని, పూని
ఇళనమొనర్పదగు ననుకూలతంగి.

దంతధవనంబునం దనాదరమువలన
సకల ముఖదంతరోగముల్ సంభవిల్లు
నందుముఖ్యంబు "శీతా"మనెడు రోగ
మవిమె నేటి "పయోరియా"యనగజెల్లు.

ఇంత మొండిరోగ మింకలేదుర్వారి
యింత రోతమైనదియులేదు
ఇదియకాదు మరియు నెన్నేనియిట్లె దు
స్తరములైన రుజలు దాపురించు.

మధ్యప్రాచ్యంలో బ్రిటిష్ ఆసామిల ఆస్తి - పాస్తులు.

—లోకసంచారి

మధ్యప్రాచ్యంలో (ఈజిప్టు దాటినతరవాత అరేబియా, పర్షియా ప్రాంతం) నేడు విదేశీయుల పెత్తనానికి సుడిగుండమైపోయింది. ఇంతవరదాకా ఇక్కడ ధనికులబట్టి కుక్కను ఆడించిన వారాయివారిపై తిరుగుబాటుతిరిగింది. అది ఆచిరకాలంలో విస్తవంగా సఫలంకాగలదని ప్రాచ్యఖండవాసులందరి ఆశయం.

ఈప్రాంతంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి కొన్ని పెట్టనికోటలున్నవి. ఇక్కడి విదేశీ ఆస్తిపాస్తులు వగైరా అత్యధికంగా బ్రిటిష్‌వారివే అని జగమెరిగిన విషయం. ఇంతేకాదు. యీనాటికి బ్రిటిష్ సామ్రాజ్యవాదపు పదుకుబడి అస్తిబొన్ను ఎక్కువగా ఇక్కడి బలాబలాలే అవుతున్నది.

మొదట ఈజిప్టు తీసుకుందాము. 1936 లో ఆంగ్లో ఈజిప్టు ఒడంబడిక ఒకటి జరిగింది. దానిమూలాన సూయజ్ కాల్వప్రాంతం బ్రిటిష్ వినియోగార్థం లభ్యమైంది. అలెక్జాండ్రియాలో నౌకాశ్రయం దొరికింది. దేశంలోని రాదారులన్నీ బ్రిటిష్‌కంట్రోలులోకి వచ్చిపోయినవి. కీలకప్రదేశములైన వైమానికస్థావరాలు బ్రిటిష్‌వశమైనవి.

ఇంతేగాక సుడాన్‌లో 'ఈజిప్టు పాకిస్తాన్' ఏర్పడింది. ఇది శ్వేతపాకిస్తాన్. మునల్మాన్ చిరోడి పాకిస్తాన్. ఇంగ్లాండు - ఈజిప్టులివి సుడాన్‌పై పెత్తనంచేస్తారు. ఇందులో పెద్దవాటా ఇంగ్లాండుది.

పై ఒడంబడికను రద్దుచేయమని విరామంలేని ఆందోళన జరిగినమీదట, అది రద్దయిపోతున్నది. గాని, ఎబ్బెరిగీ పరోక్షంగా బ్రిటిష్‌కంట్రోల్ ఈజిప్టు దాని రాజకీయజీవనంపై పకడ్బందీ అయ్యేమార్గాన్నే దొరలు ఆవలంబిస్తున్నారు

ఈజిప్టుక్రిందనున్న ఎతియోపియా లేక అబిసీనియా రాజ్యాన్ని ఇటలీవారినుండి కాపాడి, దానికి స్వతంత్రంతెచ్చి, సంధిపత్రంద్వారా ఆక్కడ బ్రిటిష్ హక్కులను ధ్రువంగా కాపాడుకోవడమైనది

ఎర్రసముద్రాన్ని తీరంవద్ద కాపలాకాచేందుకు బ్రిటిష్ సోమాలిలాండ్ ఈతీరాన, ఏడెన్ ఆవలితీరాన ఏర్పడివున్నవి. ఇటలీ సామ్రాజ్యసమస్య పూర్తిఅయ్యేవరకు, ఇటలీతాయిలు సోమాలిలాండ్, ఎరిట్రియాప్రాంతాలు బ్రిటిష్ హస్తగతమైవున్నవి. (బహుశా ఇవి త్వరలో తిరిగి ఇటలీకి వెందిపోతవి. పీటిపంపకంలో బ్రిటన్-రష్యారాజ్యాలకు తకరార్ వచ్చింది.)

పర్షియాలో బహ్రేన్, అరేబియాలో కువైట్ చమురుగనులుదొరికిన ప్రాంతాలు బ్రిటిష్‌అధీనం. సౌదీ అరేబియా అధిపతియైన ఇబ్న్‌సౌద్ 'మహారాజశ్రీ' బ్రిటన్ వత్తాచలంగా మెదుపు చెల్లించుచుంటుంది.

పాలస్తీనా జాతిసమితిద్వారా బ్రిటిష్ వశమైనది. ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్ దేశాల్లో బ్రిటిష్ పక్షమునుపలు 'స్వంత'పరిపాలకులు ఏర్పడివున్నారు. యీ పరిపాలకులు స్వతంత్రంగావుంటూ, బ్రిటనుకు స్వంతంగా వున్నారు. రష్యా అడిగినప్పుడు 'ఇదిగో స్వరాజ్యం ఇచ్చేశాం' అనవచ్చు. ఇతరత్రా బ్రిటన్ స్వంతపనులు నిరంతరాయంగా కర్దుబాటు చేసుకుంటూ వుండవచ్చును.

ఇరాక్ - బ్రిటన్ సంధిపత్రంప్రకారం బ్రిటిష్ వైమానికస్థావరాలు లభ్యమైనవి ఇరాక్ ప్రధాన నౌకరమైన మోసల్ పెద్ద చమురుగొట్టానికి ప్రసిద్ధి. ఇక్కడి చమురుగనులను ఒక అంతర్జాతీయ కంపెనీ వ్యాపారం చేయిస్తున్నది. ఈవ్యాపారం బ్రిటిష్ వాటా నాల్గవభాగానికైగా వుంటుంది మోసల్‌నుంచి మధ్యధరాసముద్రతీరంలో హైఫా(పాలస్తీనా)వరకు వుండే చమురుగొట్టం, హైఫాలోవుండే పైపులద్వి కర్మాగారం బ్రిటిష్ ఆధీనాలు.

పర్షియాలో అనగా ఈరాన్‌లో చమురుగనులు చిరకాలంగా బ్రిటిష్‌ప్రాబల్యం వుంటున్నది. ఆంగ్లో—ఈరానియన్ ఆయిల్‌కంపెనీఒకటి పెద్దది కూడ స్థాపితమైవున్నది. పైపులద్వి కర్మాగారం ఆబాదాన్‌లో ఒకటున్నది. ఇవిరెండు బ్రిటిష్‌స్వంతం.

ఆయిల్‌కంపెనీలో కార్మికుల తగాదా ఇటీవల రచ్చకెక్కింది. అందులో రాజకీయముమున్నవిగదా కేవల కార్మికవిషయమైతే ప్రపంచ రాజ్యాధినేతల దృష్టిని ఆదివిధముకు ఆకర్షించుండిది.

ఆయిల్‌కంపెనీలో లాభమంతా ఇంచుమించు బ్రిటనుకే ఇవ్వరుచెందేది. పర్షియా దెబ్బలాడి ప్రభుత్వానికి కంపెనీఇచ్చే దినుసులను లేక కప్పమును బాగా పెంచుకున్నది. కంపెనీ నేటికి బ్రిటిష్ స్వంతమే.

గుంటూరుజిల్లాకు కొత్తనూలు రేషన్‌కార్డులు

ప్రాంతీయ ఎక్స్‌టైల్ కంట్రోలుఆఫీసరు (నూలు) గారి భవనములో గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు ప్రపసంపముపాడు సమావేశమైరి. కంట్రోలుఆఫీసరు శ్రీ వి. సుబ్బారావుగారు పాల్గొన్నారు.

"కొత్తమగ్గాలకు నూలురేషను కార్డులుగొరకు గుంటూరుజిల్లా చేనేతకాంగ్రెసు కార్యాలయమునకు చేరిన దరఖాస్తుల 7 వేల దరఖాస్తుల విషయమై ఆలోచించవలసిను ఇటీవల రాష్ట్రకమిషనరుగారు తారీచేసిన వుత్తరువులప్రకారము, కుటుంబముకొగల యేటక్కమ్మగానికు నూలు రేషనుకార్డు యివ్వబడకుండా వున్నయెడల, అట్టి కుటుంబాలవారికి ఒక్కమగ్గమునకుమాత్రము మరసూలురు రేషనుకార్డు యివ్వబడును. తతిమా దరఖాస్తుదారులకు ఖద్దరునూలు సరఫరాచేయించుటకున్నూ తీర్మానించబడెను. మొత్తందరఖాస్తులను పరిశీలించుటకు జిల్లా కంట్రోలు అధికారి తగుయేర్పాట్లు చేయుచుటకంగీకరించిరి

—ఆఫీసుకార్యదర్శి.

గ్రామకమిటీలు— ప్రజాపున్న హెచ్చవలె.

దర్శి పెట్టుబడిదార్ల కమిటీ.

—మహేనంద.

దర్శితాలూకా వప్పయి ఆఫీసరుగారు యీ తాలూకాలో గ్రామకమిటీల ఏర్పాటుబలో ప్రజాపున్నతకు పాత్రులైన, యోగ్యులగువారలను కానివ్వలి, తన యిష్టమొచ్చినవారలనూ, ఎవరైతే కోరినంత పెద్దు బడిపెట్టుబడు తయారైనవారలంతో కమిటీలన్నిటిని నింపాడు. యీసూత్రబలవల్ల వ్యాపారులు, భాగ్యవంతులగువారలకే కమిటీసభ్యత్వం దక్కింది. యిదివరలో ఏవరో ఒకవ్యక్తి వ్యాపారం చేయుచున్నందున, బ్లాకుమార్కెటు, అక్రమపంపకం జరుగుతున్నదని కాంగ్రెసుమంత్రాంగం తలంచి ఆలాటి ఆక్రమాలు జరుగకుండాచేసి ప్రజాసికావికి కంట్రోలుచవ్వువుడు పద్ధతిగా చేరాలని ప్రజాసానుభూతి, బలుగల యోగ్యులగు గ్రామపెద్దలచేతుల్లో యీపంపకం పెట్టి తలచారు. కాని ఆచరణలో వుద్యోగులు అసూత్రాన్ని తారుమారుచేసి పెట్టుబడిదార్లకు, వ్యాపారంలో అరిచేరినవారలకు విరివయిన్ని పక్కరు చేస్తారన్న మోపానికి 8 మందిని గుంపుచేశారు. పెట్టుబడిపెట్టలేని, వ్యాపారరహస్యంతెలియని యోగ్యులయొక్క సహాయాన్ని ప్రజలు పొందలేకపోయారు. అందువల్ల యీతాలూకాలో యిక కంట్రోలుపద్ధతులు సక్రమంగా యీకమిటీలద్వారా జరుగుతవనినమ్మకం ప్రజలకులేదు.

ప్రక్క పొదిలితాలూకాలో యోగ్యులకు కమిటీలలో రానిచ్చి అప్పుడే గుర్తింకోటాకూడా సక్రమంచేయించుతుంచే ఈతాలూకాగతి ఇలావున్నది. హరిజనులకు, ముస్లింలకు ఎన్నోకమిటీలలో స్థానమేలేదు. కొన్నిచోట్ల వీరంతా వ్యయంగా మనవిచేసుకున్నా తిరస్కరించిరి. పెట్టుబడిపెట్టాలని, కిపాటుచేయాలని (ఇది బి. ఓ లో లేనేలేదు)సరకు తొలగించి ప్రతిగ్రామాన ప్రజాసేవకులను, ప్రజల అభిమానాన్ని చూరగొని న్యాయంగా ప్రవర్తించు అన్నివర్గాలవారలతోకూడిన కమిటీలు యేర్పరుచుట మంచిది. అలాకానిచో యిదివరలోవున్న పీలర్లేమే లనిపించుతాయి ప్రస్తుతకమిటీలు.

వెంకటగిరి జమీందారీ ఘోరచర్య

గుమ్మళంపాడు రైతుల ధుర్భరస్థితి.

గుమ్మళంపాడు దెరువుకట్టతెగి పదిసంవత్సరాలయింది. ఇంజనీరింగువారవని చూచేతం మీద నియమించబడిన ఓవర్‌సీయర్ల పరిశీలనక్రింద గండి పిగించినారు. మరల వెంటనే తెగలంజరిగినది. ఇప్పుడు గండిపిగించక దెరువు మరమ్మతు చేయక వుంచినారు. ఆదెరువులోని తుమ్మదెల్లు గత సంవత్సరమే 18 వేలకు వేలంవేసి మూటకట్టిరి. దెరువు సీజనుకాక ప్రదేశమునుగూడ వేలంవేసి యాభై వేలువచ్చునని ప్రయత్నము చేయుచున్నారని తెలియుచున్నది.

170 ఎకరాలు మాగిలిగలిగి యిరువదిలయిదు వందలబస్తాలు వడ్లువంచుదెరువును మాగిలిని పాడు పెట్టినారు. ధాన్యంకరువుతో కమిపుమాడుచున్న గ్రామస్థులకు ఆధారము లొంగినది.

తన ప్రజలనోటిదగ్గర తిండివసతి లొలగించి పూనుకొన్న వెంకటగిరి జమీందారుని యీదార్య మెరకమైనది. చేతిసొమ్ము పెట్టనసలేదు. దానిమీద వచ్చేదే దానికిపెత్తేదాలు దాగయిపోతుంది. దీనికి గూడ జమీందారుపేర, నిరాకరణ, అశ్రద్ధమొదలుకు రైతులగోడు చూడరాకున్నది.

—నాగిదేవి వెంకయ్య.

గ్రంథాలయ ప్రవేశిక పరీక్షఫలితాలు

ఉత్తీర్ణులైన సంఖ్యలు మొదటితరగతి 3, రెండవ తరగతి 2, 4, మూడవతరగతి 1, 7.

8, 8 సంఖ్యలవారు 2వ భాగంలోమాత్రం ఉత్తీర్ణులైరి.

—కార్యదర్శి.

వెంకటగిరి పెళ్లికి నెయ్యి - పొట్టేళ్ల కోటాలు.

ఎప్పుడో జమీందారీదిల్లి వస్తుందని, శిస్తులు తగ్గుతాయని, రైతులు ఎగనామంపెడుతారనీ ఎన్నేటులవారు అప్పుడే శిస్తులు వసూలుకు తాపీదులు వంపినారు. కంచెలన్నీ విలియాపరచి పూర్తిమొత్తాలు వసూలు చేశారు. యీమధ్యలో రాజాగారి కుమారుడిపెళ్లి జరుగుతుందని పేపాడు రామపులునాయుడు అన్ని గ్రామాలకు, నెయ్యిదిబ్బలు, గొర్రెపొట్టేండ్లు కోటాలు నిర్ణయించారు. అప్పుడే కరదాతలు యీకోటాలు రద్దుకి యీరవులపై, వర్తకులపై వంపివేశారు. ఏదిక్కులేని వీపు మురువులు చెల్లించుచున్నారు. మాకు తెలియవచ్చిన సమాచారాన్నిబట్టిచూస్తే యీ వెంపుతాలూకాల్లో రెండుమండల పొట్టేళ్ళు, వంది నెయ్యిదిబ్బలు వసూలుకు నిర్ణయంజరిగిందట. కాంగ్రెసుమంత్రివర్గంవస్తే తమదాధలు పోతవని వేపువున్న రైతాంగానికి, ప్రజలకు యిదొకబాధ. కలెక్టరుగారు యీవిషయం విచారించి రైతులకు తగుభద్రత చివ్వించవలెను.

మహానంద.

నె జి జ. సంఘకార్యదర్శి.



బీటా - కాఫిన్

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేమి రుచి, కీళ్లనొప్పులు, మలేరియా, శీల జనిస్తు నొప్పులు అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగాపనిచేయును. వాడుకొనువిధము బాటిలులో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.

Bita Lax

బీటాలాక్స్-

ఇది దీర్ఘకాల వేదిమాత్రలు. మలవిసర్జనము సరిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు | అణా.

అన్ని మండల షాపుల్లోను లభ్యమగును.

ఈ శేషరుసి రత్నపురుష లేహ్యం ఆంధ్రదేశ మునుందుమొదటినుండియు వసిద్ధికెక్కినది. ఈ శేషరుసి కార్ము, రాజమండ్రి

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమవ్రణ, నెగ, నవాయివ్యాధులకు గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో., (రిజిష్టర్డ) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బాటీదా ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషనులేకుండా త్వరలో నిమ్మాది చేయబడును.

డాక్టర్ : ధనంజయనాయుడు,
శింగరంవారిపాలెం - నెల్లూరు.

డాక్టరు. కోరా దంతాసుపత్రి — నెల్లూరు.



15సంవత్సరాలనుండి డా. కోరా నెల్లూరులో ఎందుపర్లి వుండగలిగారు. ఇతరులనేకమంది వచ్చారు-పోయారు ఎందువల్ల? మీరే ఆలోచించండి.

పండ్లు కట్టించుకొని సౌందర్యమును, మంచి నమలడము శక్తినిలిగి ఆరోగ్యమునుపొందుడు.

పండ్లకు సంబంధించి ఎప్పటికిప్పుడు సలహాపొందుడు.

పెళ్లికట్నాలు రు 41 లు.

నెల్లూరు వ్రత్తి రామకృష్ణయ్యశ్రేష్ఠిగారి కుమార్తె కామాక్షమ్మను మద్రాసు శ్రీ సూరా చంద్రశేఖరశ్రేష్ఠి గారికిచ్చి 7 తేదిన వధువింట జరిగిన వివాహసందర్భమున కట్నమిచ్చింది రు 16 లు.

చింతలపాలెం కాపు కొండపనాయుడుగారి కుమారుడు దశరధరామయ్య చౌదరికి, గొట్టిపాటి కాంతమ్మగారికి 7 తేది వధువింట జరిగిన వివాహ సందర్భమున కట్నమిచ్చింది రు 15 లు.

కోటపోలూరు వంగూరు పామిరెడ్డిగారి పుత్రిక లక్ష్మీనరసమ్మకు పల్లమాల యెర్రంరెడ్డి పెంచలరెడ్డి గారికి 2 తేది తుంబూరులో జరిగిన వివాహసందర్భమున జమీన్ రైతుకు వెరి రు 6 లు కుల్లా రు 10-0-0 కట్నమిచ్చిరి. కృతజ్ఞులము.

వధూవరులకు మా ఆశీర్వాదములు.

—పత్రికాధిపతి

జమీన్ రైతు

వ్యయ శ్రావణ శుక్ల ద్వాదశి,

9—8—46 :: శుక్రవారం.

మద్యపాన నిషేధము.

బడ్జెటు విషయములో స్వపక్షీయులతో రేగిన గాలివానను అణచి, ప్రభుత్వనావను నిరపాయంగా ఒడ్డుచేర్చిన ప్రధాని ప్రకాశం గారి ధైర్యాన్ని, కార్యదక్షతను ప్రశంసించ వలసియున్నది, ఈ పర్వంలో బడ్జెటేగాక పంతులుగారుగూడ పన్నెలుదేరి వచ్చినారు.

మద్యపాన నిషేధ మిషతో ప్రతిపక్షులు మంత్రివర్గాన్ని గుదిలించదలచుకున్నారు. ఈ విషయంలో సి. రాజగోపాలాచారిగారి నడవడి గర్హింపదగియున్నది. తానేల ఒకేసరి రాష్ట్రమంతా యీ నిషేధమును ప్రవేశపెట్ట లేదు? నాటికంటె నేడు పరిస్థితులు మారినవా? ఈ వాదంతో కాంగ్రెసు పక్షంలో వివాదము పెంచదలచుకొని, అనుయాయుల ప్రోత్సహించుట రాజాజి అంతటివానికి తగదని మా వాదము.

ఎట్లనైతేనేమి చివరకు కథ సుఖాంతమే అయినది. వివాదంవల్ల మేలే ఒనగూడినది. మద్యపాననిషేధం ఎనిమిదిజిల్లాలలో ప్రవేశ పెట్టబడినది. క్షామదేవతకు ఆలవాలమైన రాయలసీమ అంతా ఇది వ్యాపించుట ఆంధ్రుల అదృష్టము.

ఈ ఎనిమిది జిల్లాలు 50 వేల చదరపు మైళ్ల విస్తీర్ణంతో ఒక కోటి యిరవైయైదు లక్షల ప్రజలను కలిగి, మెట్టప్రదేశమై యున్నది.

కేవలం మద్యపానంవల్లనే ఆరోగ్యానికి భంగంరాదు. త్రాగే యింగ్లండులో ఆయుః ప్రమాణము 60 అయితే యిచట 27, కాబట్టి నిషేధానికంటె దేశనింగే మేలని కొందరి వాదము. అమెరికా ఈ ప్రయత్నమున విఫలమైనది. అహింసామార్గమున లోకమునకు మార్గదర్శకమైనట్లే యీ విషయమునగూడ భారతదేశం వన్నెకెక్కుగాక యని మాయాశయము.

మద్యనిషేధంవల్ల కొన్ని కోట్లు నష్టము వచ్చినను కొత్తపన్నులు పడక, కష్టమనిపించని ఒక్క సేల్సుటాక్సుతో మాత్రమే హెచ్చింపుకలుగుట ఎన్నదగిన విషయము. మొత్తంమీద బడ్జెటుపైన కాంగ్రెసు ముద్ర అద్దియున్నది.

సమాలోచనము.

ప్యారిసునగర శాంతిసభ.

యూరపుజాతులు యుద్ధమును గెలిచినవిగాని శాంతిమాత్రం పోగొట్టుకొన్నవి. ప్రబలశత్రువు పైకొని వచ్చుడు ప్రదర్శితమైన ఐక్యత ఒకరంగంలో భుజానికి భుజంగా నిలబడిపోరిన మిత్రమండలిలో ఇప్పుడు నశించి, దానిస్థానే సంశయము, పరస్పరదూషణ స్వార్థములు వికృత తాండవం గావిస్తున్నవి. యిది మానవజాతి దౌర్భాగ్యం అనాలి.

అమెరికా, ఇంగ్లండు ఒకేరాష బాంధవ్యంవల్ల కలసుకొనిపోయి మూలసిద్ధాంతాలలోనే కేవలంభిన్నమైన రష్యాను శంకిస్తూ దాని ఎదిగే అధికారానికి భయపడుతూ కార్యకలాపాలు సాగిస్తున్నవి. వారిచేత ఆటంకక్తివుండడంరష్యాభయాల, అనుమానాలతెప్పగొట్టుతున్నది. ప్రతిసభలో ప్రతిష్టంభనలే. ప్రతిదానికి రష్యాయే కారణంగా కనబడుతున్నది. అమెరికా ఇంగ్లండుల కలయిక సులభమైనందున ఎదిరించిన రష్యాదే గలభా జాస్తిగా కనబడుతున్నది.

ఇప్పుడు ప్యారిసునగరంలో (Paris) జరిగే శాంతిసభలో యీ కల్లోలమే ఎదుర్కొంటున్నది. నాలుగు అగ్రరాజ్యాలవారు హిట్లరు మిత్రరాజ్యాలు పిజాల్యాండు, ఇటలీ, రుమేనియా, బల్గేరియాల సంధివిషయమై చర్చించి, ఆ నిర్ణయాల యిపుడు చర్చించుచున్నారు.

ప్రతి రాజ్యము తనవిషయమే చూచుకొంటున్నది. మధ్యప్రాచ్యంలో ఇంగ్లండు తన ప్రాబల్యానికి చూచుకొంటుంటే రష్యా మధ్యధరా సముద్రంలో కాలూన అపేక్షిస్తున్నది. డ్యాన్యూబ్‌నదిని అంతర్జాతీయముగా చేయదలచుకొంటే రష్యా విరోధిస్తున్నది. ఇకముందు ఆస్ట్రియా, జర్మని, జపానుల సంధులు ఇంకను క్లిష్టతరంగా పరిణమింపగలవు.

ప్రస్తుతం ఓటింగు విషయంలో తగాదా రేగియున్నది. సభలో నిర్ణయానికినాల్గింట మూడువంతుల ఓటు అవసరమని రష్యాపట్టు. మిగత 17 చిన్న రాజ్యాలు ఒకటి జాస్తిఅయినా చాలునని వాదిస్తున్నవి. రాజీమార్గాలు సాగడంలేదు.

ఈ శాంతిసభకు భారతదేశ ప్రతినిధులుగా సర్ రంగనాథం, సర్ జోసఫ్‌భోరె, సర్ ఫిరోజ్‌హయత్ ఖాన్ పోయియున్నారు. ఇందు మొదటియిద్దరు క్రైస్తవులు! దీనికి జిన్నాగారు కినియలేదేమో! ముస్లింలకు ప్యారిటీలేదే! హిందువులసంగతి అటుండనీయండి.

లీగునిర్ణయానంతరం.

పునరాలోచనలో లీగు బ్రిటీషుమంత్రుల ప్రణాళికను నిరాకరించిన తర్వాత రాజకీయ స్థబ్దత ఏర్పడివున్నది. జిన్నాతిట్లకు సర్దార్‌పటేలు సరళమైన బలమైన వాదంతో ప్రత్యుత్తరమిచ్చినారు.

ప్రత్యక్ష ఉద్యమం సాగిస్తారట! లియాఖత్ అలీఖాను, కాంగ్రెస్ కేంద్రంలో పదవుల స్వీకరించగానే కల్లోలం కలిగిస్తామని చాటుతున్నారు. రాష్ట్రాలలో కాంగ్రెస్‌ప్రభుత్వం వున్నదికాబట్టి లీగు యుద్ధం కాంగ్రెసుతోనేగాని బ్రిటిష్‌ప్రభుత్వంతోకాదని అందరూ అంటున్నారు. అగస్టు ఉద్యమమే లీగుతో యుద్ధమని జిన్నా అనలేదా? వైస్‌రాయ్ రాష్ట్రగవర్నరులతో రానున్న పరిస్థితులగూర్చి యోచించుచున్నారు. లీగు ఉద్యమంవల్ల ప్రతిచోట హిందువులే బాధపడగలరు. కాబట్టి ప్రతిచోట రక్షకసంఘాలు ఏర్పరచవలెనని హిందూమహాసభవారు శంఖారావం చేస్తున్నారు.

ఈతుపానులో బ్రిటీషువారు తమకార్యక్రమమును ప్రకటించుటలేదు. ప్రజాపరిషత్తుపనులు సాగుతునే వున్నవి. కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వస్థాపన యత్నాలుగూడ సాగుతున్నవి. లీగును కావాలనే కాంగ్రెసు సమీపించదని కాంగ్రెసువారి ఉద్దేశం.

ఇక యీపరిస్థితులలో కర్తవ్యము నిర్ణయింపవలెనుకదా! లీగు బెదరింపులకే ప్రభుత్వం అనుకొన్న కార్యంనుండి విరమించునా?

ఇంగ్లండులో, పలుకుబడిగలిగిన పత్రికలు, పెద్దలు—మెజారిటీపక్షం పాలించుట రాజకీయ సిద్ధాంతం కాబట్టి కాంగ్రెసుకే పాలన అప్పగించవలెనని సూచించుచున్నారు.

స్వయంనిర్ణయాధికారం ఎవరికి? వంజాబులో నూటికి 52 వున్న మహమ్మదీయులకేనా? 48 గల హిందువులకు అవసరంలేదా? వీరికి వ్యతిరేకంగా పాకిస్థాన ఎట్లు ఒనగూడును? అని విజ్ఞులవాదం. స్వయంనిర్ణయాధికారమే అశాస్త్రీయ మంటారు మరి కొందరు.

కాంగ్రెసునాయకుల పరుషవాక్యాలవల్ల రాజీకి అవకాశం లేకపోతున్నదని కొందరు విలపించుట గ్రహచారము! లీగు తిట్లకు రాజీ కుదురునా?

ఏది ఎట్లున్నను ప్రజాపరిషత్తుపని సాగగలదని సూచింపబడుతున్నది.

దక్షిణాఫ్రికాకు భారతీయసైన్యం!

ఇరాకులో చమురుగనుల సమ్మెలవల్ల, బ్రిటిషు-హైందవప్రజకు ప్రమాదం సంభవించునేమోఅని భారతీయసైన్యం ఇరాకు పంపబడుతున్నదట! ఎంత శ్రద్ధ. ఇట్టిపత్తులేగదా నేటి శాంతిసభను కల్లోల పరచుచున్నవి.

భారతీయులపై యింతశ్రద్ధవున్న దక్షిణాఫ్రికా తెల్లవారిరౌడీతనానికి పాల్పడుచున్న భారతీయ సత్యాగ్రహుల రక్షించను యీసైన్యమునేల పంపరాదు? అని అమెరికాలోని భారతీయులు ప్రశ్నించుచున్నారు.

తపాలాసమ్మె ముగిసినది

23 దినాలపాటు భారతదేశమంతటా జరిగిన తపాలవారి సమ్మె ముగిసినది. వారి ప్రతినిధులకు ప్రభుత్వానికి సంధి కుదిరినది. వారుకోరిన భత్యాలను అంగీకరించినారు. కొన్నిచోట్ల తంతీశాఖవారి సమ్మెమాత్రం ఇంకా సాగుతున్నది. తపాలసంఘ కార్యదర్శియగు దత్తగారు తపాలపనివారలను వెంటనే తమ తమ పనులలో చేరుటకై ప్రకటనను చేసినారు.

కమ్యూనిస్టులు అగస్టు వీరుల ఆరాధన!!

అగస్టు ఉద్యమం జరుగుతున్నప్పుడు జరిగించిన సంరంభరకార్యము. అగస్టువీరులు దేశద్రోహులు - నేతాజీసేన మాతృదేశభూమి కురు అని నినాదాలుచేసిన మన కమ్యూనిస్టులకు యీ దినం ఆ ఉద్యమము పవిత్రమై, ఆ ద్రోహులు వీరులైనారు!

ఇది పూనరివిధ్ధి రంగుల మార్పుకాదు! లోపం అణగిన దేశద్రోహం మారువేషంతో బయటపడుతోంది!

కాంగ్రెసు 9 తేది హర్‌తాళ్‌వద్దంటే యీ దినం నెల్లూరులో కాలేజి సమ్మె కావాలంటారు. అమాయకులను అంగట్లో మాయమంటారు!

దీనికితోడు పాకీవారి సమ్మె యీ దినమే చేయించి, వాతావరణాన్ని కల్లోలపరచ యత్నిస్తున్నారు!

యీ మాత్రమే అర్థంకాదా ప్రజలకు!

ఆంధ్రరాష్ట్ర పాకీపనివారల సమ్మె.

మనూరు 30 మునిసిపాలిటీలలో అగస్టు 9 నుండి 10 వేలమంది పాకీపనివారు సమ్మెకట్టినారు. దీని నివారణకొరకు మద్రాసు పబ్లిక్ హెల్తుడైరెక్టరు, లోకల్‌బోర్డుల యిన్‌స్పెక్టరు వగైరాలు సమ్మెసంఘమువారితో ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు (బెజవాడ) ఆఫీసులో కల్సుకొని మట్లాడినారు. కొన్నాళ్లుతీర్చే ప్రయత్నంచేస్తున్నాం. ఏకాయెకి సమ్మెచేయవద్దు అని సలహాయిచ్చారు. కాని మీసమాలవాళ్లు సమగ్రంగాలేవు అగస్టు తొమ్మిదినాడే సమ్మెప్రారంభం కావాలని సమ్మెసంఘంవారు పట్టుపట్టారు. సమ్మె నేడు ప్రారంభమైంది.

నెల్లూరు వార్తాలేఖ

కాంగ్రేసు ఎన్నికలు

జిల్లాకాంగ్రేసు కమిటీఎన్నికలు రేపు కావలిలో. ఈ యెన్నికలో జిల్లాబోర్డు, మునిసిపల్ ఎన్నికలుగూడా అంతర్గర్భితమై, సమ్మిళితమై, విలీనమై అంతర్వాహినిగా ప్రవహిస్తున్నవి.

అందునుండే నానాపక్షాలు, నానావర్గాలు, నానా వ్యక్తులు, తెరవెనుకజేరి ఆడిస్తున్నారు, ఆడుతున్నారు.

సరే! బాగానేవున్నది. కాని ఈ రంగాన్నంతా నడుపవలసినవారు ప్రజలుగాదు జనరల్‌బాడీ సభ్యులుమాత్రమే.

కావున ఆసభ్యులు ముందువెనుకలు, మంచిచెడ్డలు, జిల్లాపరిస్థితులు, ప్రజాకార్యాలు, ధ్యానంలో వుంచుకొని, అవినీతిపరులను, కాంగ్రెసు ప్రతిష్ఠను మంటగలిపేవారిని, అవకాశవాదులను, స్వార్థపరులనుగాకుండా అధ్యక్ష, కార్యదర్శులను, కమిటీని ఎన్నుకోవలసియుంది.

తమతమ పక్షాలను బలపరచుకోవడము ధర్మమేగాని, పక్షబలాలకోసరము అవినీతి కార్యాలు, అక్రమాలు అన్యాయాలుమాత్రం చేయకూడదు.

అలాటి అకృత్యాలను చేసినారనే కారణంతో జస్టిసుపార్టీని దూయబడుతూ అలాటికార్యాలే కాంగ్రెసునెత్తిపైకి తేవాలంటే, కొన్నిదినాలకు యీ సంస్థగూడ డీలా అయి, పతనమైపోతుంది.

అందువల్లనే యీసంస్థను నీతి, న్యాయం, ధర్మములపై కట్టుబడచి వుంచవలసిన బాధ్యత అందరి నెత్తినవున్నది.

కావున యీబాధ్యతనంతా జిల్లాకాంగ్రేస్ జనరల్‌బాడీసభ్యులు గమనించి ఉదారులతో కమిటీని యెన్నుకోవలసియుంది.

ఎప్పుడూ ఎన్నికలలో సాధారణంగా రెండుపక్షాలుంటవి. అవిరెండూకలిసి ఏకంగాపనిచేయగలిగితే సంతోషమే! కాని అవిరంగా కలపనప్పుడు ఉండే రెండుపక్షాల్లో ఏది వుత్తమమైందో గమనించి అవిభంగా ప్రవర్తించడం మంచిది.

ఇకనూ సంఘోగూడా రెండుముక్కలు! వైద్యుడు రోగికి వచ్చావచ్చాలు నిర్ణయించేటప్పుడు తినతగని పదార్థాలను ముఖ్యంగా చెప్తాడు. కావున మేము గూడా ఎన్నుకోతగిన వ్యక్తులకంటే ఎన్నుకోతగని వ్యక్తుల పేర్లమాత్రంచెప్పి వదలిపెడుతాం.

గోపాలరెడ్డిగారి పక్షమొకటీ, బొమ్మా శేషురెడ్డిగారి పక్షమొకటి రంగంలో కనిపిస్తున్నవి.

గోపాలరెడ్డిగారి పక్షంలో అధ్యక్ష, కార్యదర్శులుగా ఎవరునిలుస్తారో తెలియదుగాని, రెండోపక్షంలో బొమ్మా శేషురెడ్డిగారు అధ్యక్షులుగా నిలుస్తారని గట్టిగా తెలుస్తుంది. కావున నిష్పాక్షికంగా మాయభిప్రాయమేమిటో చెప్పడం మావిధి.

బొమ్మా శేషురెడ్డిగారు అధ్యక్షస్థానానికి నిల్వదగినవారని మేము సుతరాం వొప్పుకోము. వీరిచర్యలో నీతినియమాలన్నవి బొత్తిగాలేవు. తనపక్షాన్ని పైకిలాగుటకై ఎంతటిఅకార్యమైనా తెగబడిచేస్తారు. వెనక వీరి కార్యదర్శిత్వాన కాంగ్రేసులో ఎంతోకల్మషం చేరిపోయింది. మొన్నటి శాసనసభ ఎలెక్షన్లలో కాంగ్రేసుమీద తిరుగుబాటుకు ప్రధానఆచార్యులు వీరే. అంతకుముందు ఏకాంగ్రెసు ఎలెక్షన్లలోగూడా వీరు చేసిన అక్రమకార్యాలు అనంతం.

ఈదఫా ఎన్నికల్లోగూడ రామకృష్ణారెడ్డిపేరు నామకార్థంవుండేలాగ అంతానాటకం శేషురెడ్డిగారే ఆడుతున్నారు.

నవరి రంగాగారిపక్షమని ప్రజలను మోసపుచ్చుచున్నారు. అది పచ్చిఅబద్ధము. వీరు రంగాగారికి ప్రత్యక్షవిరోధి. గత సంవత్సరం నెల్లూరుజిల్లాలో రంగాగారి ప్రోగ్రాముమ నిర్ణయించిన దాన్నిగూడ రెండు మూడుమార్లు తగ్గించేసి వారిని జిల్లాలో కాలుబెట్టకుండాజేసిన మహాత్ములు.

రైతుసంఘాలంటేనే వీరికిగిట్టవు. అసలు ప్రత్యేక రైతుసంఘాలు వుండకూడదనే వీరివాదన, వీరి కృషిగూడ.

కావున యిట్టి అవకాశవాదులను అధ్యక్షులుగా ఎన్నుకొనుట జిల్లాకు తీరనినష్టం. ఇక మీయిష్టం—

—కొరద సింహ పేకలో.

రాష్ట్రకాంగ్రెస్ కార్యకలాపాలు.

—కోలనాక్.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం 20 తేది బెజవాడ ఆంధ్రరత్న భవనంలో సమావేశమై గావించిన అనేక తీర్మానములలో ముఖ్యమైనవి: లంచగొండితనం నివారణ, మద్రాసుప్రభుత్వ అద్దరుప్రచారిక, ఆహారశాఖ వహించనందం, వ్యవసాయక భూమి కమిటీల నిర్మాణములకు సంబంధించినవే.

మద్రాస్ ప్రభుత్వం లంచగొండితనము నివారించుట కి నేకప్లానులు వేసింది. ప్రత్యేక రహస్య పరిశోధకశాఖను యేర్పరచారట. కాని ఆశాఖ యింతవరకు యేంతవనిచేసిందో యెవ్వరికీ తెలియదు, అంతా రహస్యమేగదండీ.

కాంగ్రెసు వాదులను, కాంగ్రెసు, కాంగ్రెసు అధీనసంఘాలను లంచగొండితనం నేరాలగురించి జాగ్రతగ విచారించి, జిల్లా కాంగ్రెసు సంఘములద్వారా ప్రభుత్వమునకు కంప్లెయింట్లుచేస్తుండాలని ఆదేశించింది.

వ్యవసాయభూమి కమిటీలవిషయమై, భారతావనికంతటకు ఆదర్శప్రాయమైన పధకమును సూచించిం దాంధ్రరాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం

రాష్ట్రంలో సాగుకు లాయకీగావుండే జమీందారీ, రైత్వారీ బంజరుభూములను భూమిలేని వ్యవసాయకూలీలు, పేదరైతులకు సాగుకిప్పించాల. ఇటుంబ నిర్వహణ స్వంత సేద్యపుశక్తి, అవసరముల పరిమితికి మించిన భూమిగల భూస్వాముల అదనపు భూమినిగూడ, స్థానిక పేదరైతులకు, వ్యవసాయ కూలీలకు, దీర్ఘకాలపు కవులుకు, నిర్ణీతమక్తాతో యిప్పించాలనీ, అమేరకు చెనెన్సీ ఆక్టును చెయ్యాలని కోరింది.

ఇక బంజరుభూములు సాగుకిప్పించేవిషయంలో కృషిచేయుటకుగాను, ఒక 'సహకారభూమి కమిటీ'ని అధ్యక్షులు ఏర్పరుస్తారు. రాష్ట్రంలో యెక్కడెక్కడ యెంతెంత సాగుకు లాయకీయైన బంజరు భూమివున్నదో విషయమంతా సేకరించడం యీ కమిటీ ప్రధమధర్మము. తరువాత రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయకూలీలను, జీవితావసరములకు సైతం చాలని భూవసతి (3 యకరాలు మాగాణి, 5 యకరాలు మెట్ట) గూడలేని పేదరైతులను, సహకారభూమికమిటీలలో గ్రామంలో, జిల్లాలో సమీకరించి, సమిష్టివర్ధితిన బంజరుభూములను సాగుకు పొందుటకు కృషిచేస్తుంది. ఈవిధంగా కూలీల, పేదల భూమిలేనికొరతను తీర్చుటకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం పూనుకో నిశ్చయించింది.

ఈవిధంగా గ్రామసేవలందు మూత్నకోర, చైతన్యములను పెంపొందిస్తూ, జాతీయ చైతన్య వ్యాప్తికి పూనుకో నిశ్చయించింది.

తానునిర్మించే సహకార భూమికమిటీలలో కాంగ్రెసు ఆశయా దర్శములకు కట్టుబడివుంటూ, జాతీయ జండాపైనే అనుపమ భక్తిగల్గినవారికిమాత్రమే స్థానముండాలని రాష్ట్రకాంగ్రెసుకమిటీ నిశ్చయించింది.

స్వంత వ్యవసాయదార్ల రేషన్ మామూలే

నెల్లూరుటవునులో బయటభూములుండి మక్తాం కిచ్చువారు దినానికి మనిషికి (10 టో) 4 4/8 ఛటాకుల లెక్కన బియ్యం వాడుకోవాలి కొరవ 2 ఛటాకులు గోధుమలు వాడుకోవచ్చు. స్వంతంగా సేద్యం చేసుకునేవాళ్ళయితే (16 టో) 7 1/8 ఛటాకులు వాడుకోవాలి. గోధుమలు కావలిస్తే బియ్యంలో తగ్గించుకొని తీసికోవచ్చు.

ప్రతివానికి తుపాకి

సరిహద్దురాష్ట్రములో ఓటరుగావుండే ప్రతి ఒక్కరికి, (కూడదని పోలీసు చెపితేతప్ప) తుపాకులకు లైసెన్సు లివ్వవచ్చునన్నారు. సివాల్యవ్సుగూడ అలాగే యివ్వవచ్చట.

కురిచేడు.

గ్రామ కమిటీఎన్నికలు తాలూకా నిప్లయి అఫీసరు రాత్రి 10 గంటలకు రహస్యంగాజరిపి తనకిష్ట మొచ్చినవారలను నామినేటుచేశారని, అన్నిగ్రూపుల వారలను ప్రాతినిధ్యంలేదని అర్థించుచున్నారట.

నెల్లూరు ముచ్చట్లు

4-వ పేజీ కొరవ

మునిసిపల్ పనివారి సమ్మె.

ఈ దినం తే 8 ది నుండి పై పనివారు సమ్మె కట్టినారు. కావున పౌరులంతా జాగ్రతవహించాలి. వారు దానం తకాలం దొడ్లలో 3 అడుగులలోతు గుంట తవ్వుకొని దానిలో దొడ్డికిపోయి 2 అంగుళముల మందముగ మట్టిపోస్తూ, దానివల్ల ఆరోగ్యానికి హానిలేకుండా చూచుకుంటుండాల్సిందని, ఛత్రము పీఠంలోపోయక జాగ్రత్తగుండాలని మునిసిపల్ కమీషనరు హెచ్చరిక చేస్తున్నారు.

గిరిగారొస్తారు.

మంత్రి గిరిగారు 18 తేది నెల్లూరువచ్చి చింతలదేవి వెళ్ళుతారు.

నజీరియా ట్రాఫిక్ మేనేజరు

5 తేది నజీరియాబస్ సర్వీసుట్రాఫిక్ మేనేజరు యింకా కొంతమంది ఏద్మా అండ్ కో వారి వ్యానులో ఆర్. టి. వి. క్లెంటరిని కడపలోవదలి తిరిగి వచ్చేటప్పుడు బలవంతాన డ్రయివరుచేతి స్టీరింగును నజీరియా మేనేజరు లక్కించుకొని తీసుకొని బండిని నడపడంలో రాత్రి 12-30 సమయాన కదిరినాయుడువద్ద సమీపాన వ్యాను, మేనేజరు మాటవినకుండా, డిసిప్లినుకు విరుద్ధంగా, చెట్టుకు మోటుకొని మొత్తం పగులగొట్టుకున్నది. అదృష్టవశంగా మేనేజరుకు తప్ప మిగతా ఇద్దరు ముగ్గురకు ప్రమాదములేనిగాయాలు. డ్రయివరుకు. స్వస్తి.

దీనిమీద మాతీర్పేమంటే నజీరియా మేనేజరు డ్రైవరుచేతి స్టీరింగు పెరుక్కొని ఉద్యోగమే ఇప్పిందాడు కాబట్టి ఆమేనేజరుపని యీ డ్రైవరుకు యిప్పించమని.

నిరశనదీక్ష ఉండదు.

ఉపవాసముచేయ నవసరములేదు - ఒప్పుకోబడును అని ప్రభుత్వ దేవస్థానాల మంత్రిగారి తంతిప్రకారం పొట్టి శ్రీరాములుగారు యీదినం ఉపక్రమింపబోయిన నిరశనదీక్ష నిల్చిపోయింది.

రెడ్ క్రాస్.

మద్రాసుప్రాంతీనుండి పాలడబ్బాలు, మిఠాయిలు పేదబిడ్డలకు పంచుటకుగాను, నెల్లూరుసంఘ అధ్యక్షులు రాజం రామస్వామినాయుడు సంపాదించారు. వాటిని రాజుపాలెం వెల్ఫేర్ సెంటర్, అనాధ శిశురక్షణాలయం, జూబిలీఆసుపత్రి, హరిజనహాస్టలు, అమెరికన్ ఆస్పత్రి, కన్నెకలఆస్పత్రి, కావలిబైల్డు వెల్ఫేర్ సెంటర్లద్వారా పంచబడుతున్నవి.

కోపూరు చక్కెర.

కావీత్రాగేవాళ్ళయినా పేదవాళ్లకుతక్కువ మారాజులకు మణుగులబొప్పున్నా చక్కెరయిచ్చేది?

గుడ్డ రేషన్.

మనిషికి మిల్లుగుడ్డ 5 గజాలకుపైన, బిడ్డలకు $2\frac{1}{2}$ గ. పైన యివ్వగూడదని టెక్స్టయిల్ కంట్రోల్ ఆర్డరు.

యానాదిహాస్టలు.

ఒకవిద్యార్థి అవినీతిగ ప్రవర్తించాడని వ్యవహర్త విశ్వనాథంగారు ఆవిద్యార్థివిదండించాడనీ, హాస్టలులోవున్న సుమారు 38 మంది విద్యార్థులు వెళ్ళారనీ తెలుస్తుంది. తప్పుజేసిన విద్యార్థిని దండించినందుకు 38 మంది చదువులు వదులుకొనివెళ్లడం విచారకరం. మొత్తానికి పర్యవేక్షణతక్కువ. అటుపిమ్మట విశ్వనాథంగారు ఎన్నదిచూస్తారు చెప్పండి. కమిటీవారు గూడ కుతిమిచ్చి యీపిల్లవాన్ని సరిచెయ్యకుంటే అపిల్లలు ఇన్నాళ్లచదివినచదువు ఎద్దులేరులో కలిసిపోతుంది.

ఉదయగిరి కమిటీ.

వితకకమిటీ ఎన్నికల్లో తావిల్లారు కుంభకోణం చేశారంటారు. నిజమేనా?

అవీ - ఇవీ

బుచ్చిరెడ్డిపాలెంలో బ్లాక్ మార్కెటు చేసినట్లు ప్రత్యక్షంగా రుజువుచేసినా అధికారులు ఇంకా తగినచర్యగాని, కనీసం శోక్యంగాని కలిగించుకోకపోవడం విచారకరము.

పట్టియిచ్చిన దానిని జారవిడిస్తే దొంగతనం ఆపేదెట్లా? బుచ్చికి విచారణకుపోయిన టెక్స్టయిల్ అధికారి దొంగవ్యాపారిని కూర్చుండబెట్టి గౌరవించి ఫిర్యాదిని దులకనచేయడం ఎన్నటికిని మన్నింపదగిందిగాదు. కాంగ్రెస్ పాలనలోనే యిది జరిగింది. కలెక్టరుగారితో చెప్పుకొన్నను వారు తమపని కాదన్నారట. యీ విషయం ఫిర్యాది నదరక పైవారికి తెలిపి ఆందోళనచేయడం ప్రశంసనీయం. వెలుగే చేసును మేస్త్రి.

* * *

గతవారం సంచికలో ప్రకాశంగారు (కానిటరిషన్ స్పెక్టరు) బియ్యం దాచిపెట్టారని రేషన్ఆఫీసరువల్ల పోలీసుకు రిపోర్టుచేశారనివున్నది పొరపాటు రేషన్ ఆఫీసరు యింకా ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు.

* * *

నారాయణరావుపేట (నెల్లూరు) పిన్నపరెడ్డి సుబ్రామిరెడ్డి స్టోరులో తక్కువతూకపు గుంపున్నదని పట్టుకొని 24-7-46 తేదిన రేషన్ఆఫీసరు పోలీసుకు అప్పగించారు.

* * *

ఓరుగంటి నరసింహయోగిగారు రెండువారాలు భక్తి ధ్యానమార్గాలగూర్చి పురమందిరాన ఉపన్యసించిరి. వారి పెద్దలు వారిని రు 1116 లతో సత్కరించిరి. శ్రీరంగరామానుజాచార్యులవారు ఈలాటి వక్తను నేను చూడలేదన్నారు.

* * *

ముదివర్తిపాళెం కడయింటి పున్నయ్య అనే బ్రాహ్మణవ్యక్తి భార్యకు వాతలువేసి కసిదీర్చుకున్నాడట. అబ్బా! ఎంత అమానుషం!

ఆగస్టులో ప్రాణార్పించిన స్వాతంత్ర్యవీరుల జ్ఞాపకార్థం సత్రంవద్ద 8 తేది సభజరిగింది. సభలో ఓరుగంటివారి మంత్రంమీది విమర్శ అసందర్భంగా వుందినది.

* * *

వి. ఆర్. కాలేజి యూనియన్ అధ్వర్యాన యీరోజు కాలేజిలో ఆగష్టువీరుల సంస్మరణసభ జరిగింది. గారేజిప్రిన్సిపాల్ నచ్చినానందంగారు పతాకాన్నెగురవేశారు. సభలో పి. సి. రెడ్డి, దుర్గా రామమూర్తిగార్లున్నూ ఇంకాకొందరు విద్యార్థు లుపన్యసించారు.

* * *

8 సా॥ పురమందిరాన కొవ్వూరపు కుమార సోదరకవుల అవధానంజరిగింది. ఈ కోదమసింహాలు పెద్దంపేరు పెంపుకు ముందుకు తేగలమాద్రులే.

శనివారం ఆశుకవితా ప్రసక్తివుంది. అందరు రండి.

* * *

ఆఖరు తీయంలో—

అందరి అభిమతంమీద గోపాలరెడ్డిగారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా విలువుటకు సమ్మతించినారు. జనరల్ సెక్రటరి కె. యల్. నారాయణరావుగారు, జాయింటు సెక్రటరి మహానందరెడ్డిగారు

ఈ నిర్ణయంవల్ల జిల్లాలో అన్నివక్షాలకలిసి పనిచేయడానికి అత్యంత అవకాశం లభించింది. జనరల్ బాడీ సభ్యులెల్లరు యీ వ్యక్తుల నెన్నుకొని ముందు కార్యక్రమం సూక్ష్మగాజరిగేట్లు చేతురుగాక యని పార్థన.

* * *

బుచ్చిలో నివసించారు కామమ్మగారు గత 31 తేదినాడు స్వర్గస్థురాలైనది. 10 వేలు ధర్మానికి వ్రాసినట్లు వింటున్నాము.

వి. ఎ. మునుస్వామి మొదలియార్ గారు గత 18 తేది మరణించిరి. శరీరం గడియారాల వ్యాపారం చేస్తున్నా, మనస్సు యీశ్వరధ్యానంలో మగ్నమైయున్న వేదాంతి.

ఇరువురి ఆత్మలకు శాంతి కలుగుగాక.

శ్రీ వెంకటేశ్వర సమాజము, నెల్లూరు.

20—8—46. క్రొత్తహాల్లో.

~ సారంగధర ~

*

* స్థానం - చిత్రాంగి

* బందా - సారంగధర

* కాశిచెంబు - రాజరాజ

రేట్లు: 6.12.0, 3.8.0, 2.8.0, 1-3.0, 0.8.8

మేనేజింగ్ కమిటీ.

శుద్ధఖద్దర్ వస్త్రాలయం.

*

ధారతీమార్టు యెదురుగా

ట్రాంకురోడ్ — నెల్లూరు.

ప్రొప్రయిటరు:- సీరిశెట్టి రామసుబ్బరావు.

మీరుకోరిన ఖద్దర్ రకములన్నియూ పొందగలరు. కనుపూరు, తిరుపూరు వస్త్రములు వివిధరకములు చౌకధరలకు మావద్ద దొరుకును. చిలపల బాధలేదు.

సీరిశెట్టి రామసుబ్బరావు.

భూమి విక్రయము.

కోవూరుతాలూకా కొడవలూరు పాలెంలోచేరిన కోరు మాగాణి సుమారు 4 ఎ. 25 సెం. విక్రయించబడును. వలయువారు వారికి సమ్మతిఅయిన ధరలలో క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

వి. శ్రీనివాసన్,

హెడ్ మాష్టరు, బి. హెచ్. స్కూలు,

కందుకూరు.

రంగనాథ టీకు

దూలాలు - దంతులు వగైరాలు వగైరా అమ్మబడును

—పులి వెంకటసుబ్బయ్య

కోమలవిలాస్ ప్రక్క సైకిల్ షాపు

ట్రంకురోడ్డు — నెల్లూరు.

శుద్ధఖద్దరు వస్త్రాలయం వినాయకసినిమా ఎదుట

చిలపలు పనిలేదు

పొందూరు, కనుపూరు వస్త్రములు — అన్నిరకముల శిల్కులు మావద్ద సరసమైన వెలలకు దొరకును. పెండ్లిండ్లకు క్రొత్త రకములు వచ్చియున్నవి. కాని సంతోషించండి.

సాధు సుబ్బరాయుడు.

ట్రంకురోడ్డు — నెల్లూరు.

నెల్లూరు జిల్లా కోర్టులో

అప్పీలు నెం. 833/45.

అప్పెలంటు:- రావి వెంకట్రామానాయుడు.

రెస్పాండెంట్లు: రావి చినవెంకట్రాయులునాయుడువగైరా

పైనెంబరులో 2-వ రెస్పాండెంటు రావి వెంకటకృష్ణయ్యప్రసాద్ చౌదరి కాలంచేసినందున, ఆయన భార్యభార్య రావి వెంకటమ్మను 12 వ రెస్పాండెంటుగా చేర్చబడియున్నది. సదరు అప్పీలు 23-8-46 దికి వాద్య నోటీసుకు వాయిదా వేయబడియున్నది.

అమంచర్ల హనుమంతరావు, ప్లీడరు.

కావలి డి. ము. కోర్టులో

అసలునెం. 90/1942. — ఇ. పి. 185/1945.

వాది:- గోళ్ళ రాఘవయ్యనాయుడు,

కంభాలదిన్నె తా॥ కనిగిరి.

ప్రతివాది:- చదలువాక లక్ష్మీకాంతరావు సాకిన్ పెరిగండ్ల తా॥ కావలి. ప్రస్తుతం మన్నారుపోలూరు

వాది ప్రతివాదిజాయాలు స్థిరాస్తిని జప్తిచేయించి సందుకు సేలునోటీసుకు 15-8-46 కి వాయిదావేశియున్నారు. వాయిదారోజు 10 గం॥కు ప్రతివాది కోర్టుకుహాజరై ఆక్షేపణలు తెలుపుకోనియెడల వాయిదారోజు ఆతని పరోక్షమందు విచారించి జప్తి ఆస్తికి పాటదారిర్ణయించి యీలముకు పుత్తరువు చేయబడును. యం. వెంకటనారాయణయ్య, వాదిప్లీడరు.

నోటీసు.

మైపాడుగ్రామంలో రోడ్డుకు దక్షిణం నాకు జాయింటు హక్కు అనుభవములుగల ఖాళీస్థలమునకు హద్దులు:—

ఉత్తరం: రాజవీధి. తూర్పు: బోయిబోయిన యానాదిస్థలంగోడ. దక్షిణం: బోయిబోయిన యానాదిస్థలం. పడమర: వీధి. యీహద్దులలోని సుమారు 60 అంకణముల ఖాళీస్థలం. యిందులోని 2 వారి వసారాలు యీలస్థిని నాతండ్రి పురుచ్చేరి గోవిందస్వామి అన్యాక్రాంతం చేయదలచుకొనియున్నారు అతనివల్ల ఎవరు యేవిధమైన విక్రయంవగైరా పొందరాదు. ఎవరైనను అట్టిదస్తావేజులు వ్రాయించుకొన్నయెడల వృధాగా నష్టపడుటేగాక నేనుజరిపించబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బద్ధులగుదురని బహిరంగముగ తెలుపడమైనది.

పురుచ్చేరి వేలాయుధం,



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

CANDLES
in 8, 10 & 16 Ozs.
of Vijaya Industries
available at Cheap Rates
Sole Agents for Nellore Dist.
RATHAN & Co.
GUDUR.

పసిపిల్లలకు
*
అజీర్ణము ముదిరి లివరుజబ్బులు వచ్చును. ఆపైన పాండువు, కామెల, వావు, మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకు మందులువెతకుటకన్న బిడ్డం కజీర్ణము రాకుండ జేసికొనుటయే మంచిది. అందుకు

బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పీటివలన కలుగు జబుబు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డలకు మంచిఆగ్ని, ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, రుద్రవాతం, వచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజుల ఔషధము సెట్ రూ. 7—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

జమీన్‌రైతు సాలుచందా 5—0—0
అర్థసంవత్సరానికయితే 2—12—0

గ్యారంటీ. ★
అన్నిరకముల మామిడిఅంట్లు సరసమైన ధరలకు విక్రయించబడును.
లింగారెడ్డి,
జయంపుపోస్టు,
నెల్లూరుజిల్లా.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0
నల్పమైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి నంటోగశక్తి నిచ్చును.
యస్. వి. శాస్త్రి అండ్ కో.
ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

టీచర్లు కావలెను

నెల్లూరుజిల్లాబోర్డు బాలబాలికల ప్రాథమిక పాఠశాలలలో పనిచేయుటకుగాను సెకండరీ హయ్యరు గ్రేడు ట్రైనింగు ప్యాసుఅయిన వుపాధ్యాయ, వుపాధ్యాయినిలు కావలెను. అట్టియోగ్యతలు కలవారు మాత్రమే నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికి తే 20—8—46 ది లోపల రు 1.0.0 దరఖాస్తు రుసుము నెల్లూరుజిల్లాబోర్డుకు గవర్నమెంటు ఖజానాలో కట్టి సదరు చలానాతోటి దరఖాస్తు పంపుకోవలెను. పైతేదికి తర్వాతరాబడు దరఖాస్తులు ఆలోచనకు తీసుకొనబడవు. ఏ, గోవిందురెడ్డి, ప్రెసిడెంటు..

గూడూరు పంచాయతీ కోర్టులో,
నెం. 3/45 రు.

వాది:—వేపకొమ్మ సుబ్బరామయ్య— మేకనూరు
ప్రతివాది:—రేవిళ్ల వెంకటక్రిష్ణయ్యనాయుడు— తిమ్మసముద్రం.

యీనెంబరున వాది మీమీద ప్రాంసరినోటు రాలూకు బాకీకిగాను దావాచేసియున్నందున మీకు నోటీసునిమిత్తం 15—8—46 తేదిపుదయం 8 గం॥లకు వాయిదా వేసియున్నారు.

—యస్. నయిపురహమాన్. వైస్‌ప్రెసిడెంటు.

నెల్లూరు జిల్లా కోర్టులో
O. P. No. 74/46.

మోపూరు రుక్మిణమ్మ వగైరా పిటిషనర్లు.
పిటిషనరువర్సున దాఖలయిన మిమో

యీనెంబరున లేటు మోపూరు సుందరరామిరెడ్డిగారి తాలూకా యెస్టేటుకుసంబంధించి వార్సు సర్టిఫికేటు నిమిత్తం పిటిషను దాఖలుచేసినందుకు సదరు పిటిషనుమీద ఆక్షేపణ దార్ల ఆక్షేపణనిమిత్తం తే 27-8-46 దికి వాయిదా వేయబడియున్నది గాన సదరు వాయిదాకు ఆక్షేపణలు తెలుపుకొననియెడల పరోక్షములో తీర్మానించబడునని యిందుమూలకముగ ఖండితముగా తెలుపనైనది.

ఆర్. దశరథరామిరెడ్డి, పిటిషనర్ల అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో
A. S. No. 121 of 1946.

తలుపూరు మహాలక్ష్మమ్మ వురప్ అమ్మణమ్మ మైనరు అయినందున్ను గార్డియన్ మామ మునగా వెంకటసుబ్బయ్య అప్పెల్యాంటు.

1. శ్రీ అరణి కందప్పమేస్త్రీ ట్రస్టీలు: (a) ఆకుల పెంచలశెట్టి, (b) కూర్పాటి వెంకటరత్నంనాయుడు (c) వందవాసి వెంకటసుబ్బయ్య, (a) to (c) రెస్పాండెంట్లు అరణి కందప్పమేస్త్రీ ట్రస్టీలు. 2 తలుపూరు వెంకటసుబ్బయ్య, 3. తలుపూరు సుబ్రమణ్యం, రెస్పాండెంట్లు.

వి. జనార్దననాయుడుగార్కి నోటీసు:—

యీనెంబర్ను అప్పెల్యాంటు నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్‌కోర్టు o. s. 256 of 43 రు తీర్పుమీద అప్పీలు దాఖలుచేసుకొనియున్నారు, సదరు అప్పీలు మీదనున్ను, యీనెంబర్ను చనిపోయిన ఆకుల పెంచలశెట్టిగార్కి బదులుగా మిమ్ములను చేర్పించవలసినదిగానున్ను పిటిషన్లు పెట్టియున్నారు. సదరు నెంబర్లమీద మీకునోటీసులనిమిత్తం తే 19-8-46 దికి వాయిదా వేసియున్నారు. ఒ. విశ్వనాథరావు.

అప్పెల్యాంటు అడ్వకేటు.

పల్లెటూళ్లు

నూలు కోటాలు

ఖద్దరునూలు నేసేవారికి మిల్లునూలుకోటా లివ్వలేదు. ఇది సమంజసముకాదు. మిల్లునూలుకొరకే ఖద్దరుమాలు నేయుచున్నారు. కావున అందరకు మిల్లునూలుకోటాను పంచండి.

వలలకునూలు.

వలలకు ఖద్దరునూలు పనికిరాదు. మిల్లునూలు కొరకై వలలమీద ఆధారపడిజీవించే కొన్నివేలమంది అల్లాడుచున్నారు. వీరికి నూలుప్రాప్తమయ్యే విధాయకము వెంటనే చెయ్యండి.

మాలకొండ.

రంగూన్‌శెట్టిగారి ధర్మసత్రమొకటి వున్నది. కాని దానిలోని 3 రూములకుగాను ఒకటేమూత్రమే యాత్రికులకు వుపయోగపడుచున్నది. మిగతా రెండు అద్దెకు ఇవ్వబడియున్నవి. మిద్దెమీద దేవట్లు గోడ లేనందున ప్రమాదాలు జరుగుచున్నవి. శెట్టిగారు విచారించి సత్రమును యాత్రికుల కుపయోగపడునట్లు చూడండి. —సుబ్బరామిరెడ్డి.

టురిమెళ్ల.

30 తేదిన చింతలంరెడ్డి కోటిరెడ్డిగా రధ్యక్షతన స్వాతంత్ర ఆంధ్రోత్సవమును జరిపిరి. పీరాచారి వెంకటరంగయ్యగారు ఉపన్యసించిరి. —ఒ. వి.

తెలపాడు.

శంద్రశేఖరగ్రంథాలయ కార్యనిర్వాహక వర్గం వారు 30 తేదికూడి తాళ్లూరి వెంకటప్పయ్యగారి ఆకాలమరణానికి సానుభూతినితెలిపిరి. —బసవయ్య.

వింజమూరు.

7 తేది గొప్ప బహిరంగసభ జరిగింది. లేబూరు సుబ్బరామరెడ్డి (యం. యల్ సి.) గారు అధ్యక్షత వహించిరి బెజవాడ గోపాలురెడ్డిగా రుపన్యసించిరి. ప్రస్తుత కాంగ్రెసు గవర్నమెంటువారు యెందుకు గ్రామకమిటీల నేర్పరచినది, కమిటీలలో ఎటువంటి వారు ప్రవేశించవలసినది వివరించిరి. తరువాత ఏనుగంటి రోశయ్య, గురిజాల వెంకట్రామయ్యగార్లు ఉపన్యసించిరి.

ఈగ్రామానికి మిడిలిస్కూలొకటి ఏర్పరచమని, యినుము, విత్తనములు వగైరా రైతుకు అవసరవస్తువులు విరివిగా యిప్పించమని, ఆహారధాన్యముల అమ్మకము కో-ఆపరేటివ్‌స్టోర్సు కిప్పించమని, బావుల త్రవ్వకానికనువుగా విద్యుచ్ఛక్తి సప్లయిసప్పించమని, బావులత్రవ్వకానికి రు 600 ల లెక్కన సబ్సిడి యిప్పించమని, జమీన్‌దారీగ్రామాల్లో అక్రమాలు జాస్తిగున్నందున జమీన్‌దారీలు రద్దుచేయాలని, నేనేతవారికి చాలినంతనూలు సప్లయిచేయించమని వగైరా తీర్మానాలు చేశారు. —కార్యదర్శి

బిట్రగుంట.

ఎవరో బిచ్చగాడు 3 రోజులనుండి దేవళంలో వండుకుంటూవుండి దేవునిసొమ్ముల తస్కరించి పారిపొయ్యాడు. —రామకృష్ణయ్య.

ఉప్పుగుండూరు.

28 తేదిన ఆ. రా. హి. నీప్రచారకసంఘ అధ్యక్షులుగారి ప్రోత్సాహముతో హిందూస్తాని ప్రేమీమండలిని స్థాపించిరి. దానిఆవశ్యకతనుగూర్చి పలువురు ఉపన్యసించిరి. —కార్యదర్శి.

మునగలపాలెం.

కాళహస్తితాలూకా మునగలపాలెంలో 29 తేదిన గొప్పబహిరంగసభ జరిగింది. ప్రస్తుత పరిస్థితినిగూర్చి సుబ్బరామభానుగా రుపన్యసించిరి. ఖద్దరు ప్రాముఖ్యాన్నిగూర్చి గోపాలునాయుడుగారు మాట్లాడిరి. కాళహస్తితాలూకా రైతులదుస్థితినిగూర్చి మంత్రులకు నివేదించతలంచిరి. —గోపాలునాయుడు

నల్లపాడు.

28 తేదిన గ్రామరైతుకాంగ్రెస్ యాజమాన్యమున లేబూరు సుబ్బరామిరెడ్డిగారి అధ్యక్షతన బెజవాడ గోపాలురెడ్డిగా రుపన్యసించిరి. గుడ్డకరువు తీరుటకు ఖద్దరుత్పత్తిచేయాలని, జమీందారీలన్నీ త్వరలో వస్తుందని, పెట్టుతాలూకాలవారి సౌకర్యముంకొరకు కృషిచేస్తామనిచెప్పిరి. తర్వాత యేనుగంటి రోశయ్య దినెంకుల నరసింహంగార్లు జలంగొండితనం వగయిరా విషయాలగూర్చి ముచ్చటించిరి. —వెంకయ్య.

రాపూరు.

శక్తిశేఖరవారికి, పేదసాదకు గుడ్డ అందక గోడుమంటున్నారు. ఈగోరు కోటావార్లకు కొడ్తకుండా పోతుందా? —వెన్నయ్య.

వెంకటగిరి.

28 తేదిన టవున్ దేశీయకాంగ్రెస్ సమావేశమై క్రొత్తకార్యవర్గాన్ని యెన్నుకున్నారు. షేక్ బన్నూసాహెబ్ ప్రెసిడెంటు, బోగా వెంకటసుబ్బయ్య కార్యదర్శి, మరి 9 మంది సభ్యులున్నూ. —ఒ. వి.

కావలి.

యువజనసంఘం రామదాసు నాటకానికి చేసిన వసూలు ప్రకటిస్తే బాగుంటుంది. పబ్లిక్‌డబ్బు గదాలెడ్డి! —రెడ్డి.

చెరుకుపల్లి.

రేపల్లెతాలూకా చెరుకుపల్లెలో కురుక్షేత్రం సరిపెట్టరవి, పూర్ణిమ, వేమూరు గగ్గయ్య రాకుండాయెన్నారు. ఎంతఆశాభంగం, ఎంతఆల్లరి, ఏంపెద్దమనిషితనం! అవచ్చిన బెల్లంకొండ, పులిపాటిలో రాకిదా కృష్ణిపడిపోయారులేండి. —హరి.

సర్వేపల్లి.

యూనానీ ఆస్పత్రి పాడుబడ్డదేవళం గరయింది. దేవుడులేడు—పూజారీలేడు. జిల్లాబోర్డు విచారించ లేకున్నదా? —దాసు.

ఈతముక్కాల.

ఎక్కడిదో పిచ్చికుక్కవచ్చి పాలెపేట, మాలపల్లె, దాకలిపేటలలో మనుష్యులు నిద్రపోతుండగా 45 మందిదాక కరచింది. ఒక ఎద్దునుగూడ కఱచింది. ఒకమనిషిని కరవబోగా కాలిగోళ్ల గుడ్డలో చిక్కుకున్నందున యింతలో ప్రజలువచ్చి దాన్ని చంపేశారు. గాయపడిన వారందరికి ఒంగోలు ఆసుపత్రిలో సామంతుల సుబ్బారెడ్డిగారు శ్రద్ధవహించి చికిత్స చేయిస్తున్నారు. —ఒ. వి.

గూడూరు.

తాలూకాకమిటీ 14-7-46 తేదిన వటికల్లరుగారధ్యక్షతన గూడూరు ఫిర్కామెంబర్లు (1) యీదూరు పెద్దయ్యనాయుడు (2) మోపాటి రామరాఘవరెడ్డి, కోటఫిర్కా (3) పెసలోలు వెంకట్రామిరెడ్డి (4) దువ్వూరు రాజగోపాలకృష్ణారెడ్డి, తిక్కవరం ఫిర్కా (5) వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి (6) పుల్లిపట్టు రామిరెడ్డి, యల్లసిరిఫిర్కా (7) నన్నారెడ్డి పిచ్చిరెడ్డి (8) వాకాటి సుబ్బరాయలురెడ్డిగారలు యేకగ్రీవంగా శ్రీ పెసలోలు వెంకట్రామిరెడ్డిగారిని జిల్లా కమిటీకి సభ్యునిగా యెన్నుకొనిరి. —ఒ. వి.

ఉదయగిరి.

తాలూకాలో తెమిషన్ యిచ్చినతీస్తును దిగమ్రింగేసిన గ్రామమునసబు యెవరో చెప్పగలరా?

—పాడురైతు.

పాపాయిపల్లె.

దేవస్థానవారపుపేట కాంగ్రెస్‌సంఘ యాజమాన్యాన 14 తేదిన కిసాన్‌కాంగ్రెస్‌స్థాపన జరిగింది. అధ్యక్షులు వెంకటపతి, కార్యదర్శి రామన్న, ఇంకా ఏడుగురిని యెన్నుకున్నారు. —కార్యదర్శి.

వరికొండ.

గుడ్డలు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతుండే-నిద వికేంద్రగదాదారపడేని, మాకేంలేదని పూరిపెద్దలు గమ్మునకూర్చున్నారు. అన్యాయం. —పౌరుడు.

దొనకొండ.

కో-ఆపరేటివుస్టోర్సు యేర్పరచుటకు మున్సింటిగు కార్యదర్శి, నల్లపిల్లరావుగారలు కృషిచేసి అప్పుడే 8 వేలు వసూలుచేశారు. —ఒ. వి.

సంగమేశ్వరం ప్రాజెక్టు

కృష్ణా సంగమేశ్వరం ప్రాజక్టు - అడవిప్రదేశములు ప్రజానాయకులు సందర్శించు యవకాశమును రాష్ట్ర కాంగ్రెసుసంఘము కలిగించవలెను.

—వారణాసి వెంకటకృష్ణమూర్తి.

సంగమేశ్వరంప్రాజక్టు నిర్మాణస్థలము అనటికి సామీప్యముననేయైనను గుంటూరు, నెల్లూరుజిల్లాలకు పారుదలచేయుటకు నల్లమలకొండలలో చిన్నమంతనాల సమీపమున కొత్తికనుమవరకు కొండలవెంబడి కాలువత్రవ్వబడియో, కొత్తికనుమకొండకు పశ్చిమముననేపుట్టి కృష్ణానదిలోనికి పారుచున్న భవనాశియను యేటిభాగము జలాశయమున చేరుటకు తగినటుల ఆనకట్ట నిర్మింపబడి కాని, కొత్తికనుమ క్రింద భాగమునందికి దానికి తూర్పువైపుననే పుట్టి పారుచున్న శిగలేటిద్వారా కృష్ణానదీనీరు పారింపవలసియున్నది. అనగా కృష్ణానదినీరు తూర్పువైపునగల గుంటూరు, నెల్లూరుజిల్లాల మెట్ట ప్రదేశములకు పారించుటకుగల యాటంకము నల్లమలకొండలలోగల కొత్తికనుమకొండయను చిన్నకొండమాత్రమే. అందుచేత సంగమేశ్వరం ప్రాజక్టునకు ముఖ్యప్రదేశములు ఆనకట్ట నిర్మింపబడవలయు ప్రదేశమేగాక, అటనుండి చిన్నమంతనాలవరకును, కొత్తికనుమ ప్రాంతమునుకూడ ముఖ్యముగ చూడదగియున్నది.

ఇటీవల మంత్రివర్యులు కోటిరెడ్డి ప్రభృతులు సంగమేశ్వరమును సందర్శించిన సందర్భములో కూడ పై అడవి ప్రదేశములు ప్రస్తావింపబడియుండవనుచున్న, అట్టివివరములు ఆచటివారలకు తెలిసియుండలేదనియే యూహింపవచ్చును.

వివరములు తెలియనిపై, తెలిసియు పైఅడవి ప్రదేశములు అందుబాటులోనివి కానికతమున సంగమేశ్వరముస్కీము ముఖ్యముగ దాని యుపయోగమును యెక్కువగా పొందగల గుంటూరు, నెల్లూరు కడప వగైరా ప్రదేశముల ప్రజలలో ప్రచారములేకున్నది. అట్టి ప్రజాబాహుళ్యమునందు ప్రచారములేకుండునంతకును ముఖ్యముగా ఆయాప్రాంతీయ కాంగ్రెసుప్రముఖులను, శాసనసభ్యులను, ఆయా వివరములనెరిగి, ప్రదేశములను చూడగలుగు వరకును, పైస్కీముయొక్క సుసాధ్యతను గుర్తించుటకావి, పూర్వాహ్నంతముగ దాని సాఫల్యతకు కృషి సల్పుటకాని సంభవించదు.

మరియు పై ప్రదేశములు అడవిప్రదేశములగుటచే వ్యక్తులు వేర్వేరుగా చూచివచ్చుట కనువుగానివైనందున, అట్టి ప్రజానాయకులైనను ప్రదేశములనొకసారి చూడగలుగు నవకాశమునురాష్ట్రకాంగ్రెసు సంఘము కలిగించవలెను. యే రాష్ట్రసంఘ సమావేశమో కర్నూలుజిల్లాలోని ఆత్మకూరున జరుపవచ్చును. రెండు లేక మూడు మోటారుబస్సుల వసతితో సంగమేశ్వరమునుండి, చిన్నమంతనాలవరకును, కొత్తికనుమకొండభాగమును పావకాశముగ తిరిగి చూడగలుగుదురు.

ఆంధ్రులమగు మనకిప్పుడు ప్రభుత్వమునగల యెక్కుడు యవకాశములనుగుర్తించి రాష్ట్ర కాంగ్రెసుసంఘము వెంటనే అట్టియేర్పాటు చేయుటయు, గుంటూరు, నెల్లూరుజిల్లాల కుపకరించెడి యీ స్కీమును యిన్వెస్టిగేషన్ Investgashin చేయించుటకును, తరువాత నిర్మాణకార్యమును జరుపుటకు ప్రజలును, నాయకులు ప్రభుత్వమును వత్తిడి చేయుటయు యెక్కువ అవసరము.

చల్లపల్లి యెస్టేటులంకల వేలం

కృష్ణానదిలో స్వభావసిద్ధముగా యనేకలంకలు కలవు. అందులో చల్లపల్లియెస్టేటులో పోతవరలంక, దోనెపూడి, గాజులలంక, చిల్పలలంక, నుగ్గులలంక, జాలపాలెము, తిప్పలగట్టు, కిష్కిందపాలెము, తురకపాలెము వగైరా ముఖ్యగ్రామములు. ఈ గ్రామములలో సేద్యముచేయురైతులు చాలమంది కలరు. ఇందువలన రైతులకు సేద్యముచేయుటకు భూములులేక దరిద్రమును ననుభవించుచున్నారు దీనికి కారణమేమి? యెస్టేటు ముఖ్యకారణము.

రైతుల స్వంతభూములు, కృష్ణానది విరుపువలన విరిగిపోయి, కృష్ణానదిలో కలసి, మరల యనేకసంవత్సరములకు తేలుచుండును. ఆతెగినభూములు తనవనిచెప్పి శ్రీ చల్లపల్లి జమీన్‌దారుగారు ఆక్రమించి, తమ ముద్రవేయును పట్టాభూములంతే శిస్తులు కట్టలేకున్నారు రైతులు. విరిగిపోయినభూములు తేలు మధ్యకాలములో శిస్తులు ఆనలుకట్టలేరని వేరుచెప్పనేల? కనుక యీవిరిగిపోయినభూములు తేలు మధ్యకాలములో శిస్తురిమిషన్ క్రింద పరిగణింపవలసియున్నది.

యీ నదీగర్భములోని అపార లంకభూములు రైతుల స్వంతభూములైయున్నవి. మరియు, సాముదాయక, గోభూములైయున్నవి.

జమీన్‌దారువిధానము రద్దు కావలయునన్న జమీన్‌దారుబిల్లు తయారగు ఈరోజులలో, ఈతేలినలంకలు తనవని శ్రీ చల్లపల్లి జమీన్‌దారుగారు అమ్ముట ప్రారంభించినారు. ఇవి చెల్లనేరవని, పైకారణములవలన గోచరమగుచున్నది. కాన మదరాసుప్రభుత్వ ప్రధానమంత్రిగారు యీపాటలను ఆపవలసినదిగా, వెనువెంటనే యుత్తరువులు చల్లపల్లి జమీన్‌దారుగారికి యివ్వవలసినదిగా కోరుచున్నాను. దీనివిషయములో ప్రజాసేవకులందరగు ఆందోళనచేయాలి.

వెనిగళ్ల సత్యనారాయణ.

కృష్ణ మోటార్ లేబర్

బందరు మోటార్‌కంపెనీలలో పనివారల స్థితిగతులను తెలుసుకునేటందుకు శ్రీ చండి జగన్నాథం (కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర మోటార్‌లేబర్ యూనియన్) జులై 28 న మచిలీపట్నం వచ్చినారు. కృష్ణ మోటార్‌లేబర్ కార్యవర్గసభ్యులను, కార్యకర్తలను కలుసుకుని కష్టసుఖములు తెల్సుకున్నారు. సంఘ గౌరవసభ్యులు శ్రీ వెంకట్రావుగారు పరిస్థితిని విపులీకరించిరి. త్వరలో లేబర్ కమీషనర్ ఆఫీసర్‌గార్ని కల్సుకుని, పనివారలకిష్టాలకు గట్టిమార్గం చూడవలెనని కోరేటందుకు నిశ్చయించుకొనడమైనది.

—కార్యదర్శి.

నెహ్రూమీదనేరం.

నెహ్రూగారు కాశ్మీర్‌వెళ్లిన సందర్భంలో ప్రజాసమూహం జయజయ హర్షధ్వనులతో చెంతేగినప్పుడు కొందరు గూండాలు పోలీసువారిమీదపడగా పోలీసువారు ఆగూండాలను అరెస్టుచేయుచుండగా చూచి నెహ్రూ కారులోనుండిదూకి పోలీసువారికొత్త సబ్‌ఇన్‌స్పెక్టరును మెడబట్టిత్రోసి తన్నినాడని, అలా నెహ్రూగారిచేత దెబ్బలుతిన్నవారంతా డాక్టరు సర్టిఫికేట్లుపొంది మేజస్ట్రీట్ల సానుభూతితో ప్రధానమంత్రిని చూస్తున్నారని కాశ్మీర్‌వార్త.

త్రిమూర్తి కుష్ఠు ★ బొల్లి చికిత్స

అన్నిరకముల కుష్ఠునకు, అన్ని దశలలోను, సెగ, సవాయి మొదలగు సకల మేహములకు, సకల చర్మవ్యాధులకు వాడబడుచున్నది మా చికిత్సాలయమే.

గ్యారంటీ చికిత్స!

మా ఆశ్రమమునకు వచ్చువారికి సకల సదుపాయములు చేయబడును. గుణము నిదాన పించువరకు చికిత్స

ఉచితము!

10 రోజులలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము, శాస్త్రప్రాయులు వేదే— కాదు, ఇప్పుడే! సకలమందులు, సకల కంపెనీలు చూచి మోసపోకుడు. అనాదినుండి అద్వితీయముగ ఆమూలలోనున్న అసలు కంపెనీ మాది మాత్రమే. హెచ్చరిక!!

బ్రాంచి: సికిందరాబాద్ — 3500 కింగ్సువే బెజవాడ - గాంధీనగరము

రెడ్డి & కో (రిజిస్టర్డ్) H. O. గోపాలపురం రేలుకు - తూ. గోదావరి.

ఏజెంటు: [illegible]

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11. దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7. సారంగపాణికోవిల. తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15, [illegible]. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

సుధాచంద్రిక.

"అన్ని రోగములు అద్భుతముగ తగ్గించును"

అన్నిచోట్ల దొరకును.

శ్రీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

కామినియా నూనె (రిజిస్టర్డ్)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డ్)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేతిరుమాలు పై చల్లుకొనినతో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:—Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 3.

మద్రాసు బడ్జెటు మీద చర్చ.

గ్రామ పునర్నిర్మాణము — ఖద్దరు పరిశ్రమ
జమీన్‌దారీలు రద్దు — విద్యాసంస్కరణ
8 జిల్లాలలో యేకకాలంగా మద్యనిషేధం.

వీటన్నిటిమీద ప్రధాని ప్రకాశంగారు సభ్యులందరిని సంతృప్తిపరుస్తూ యిచ్చిన సమాధానాలు.

హర్షధ్వానములమధ్య ప్రధాని ప్రకాశంగారు గంటన్నరసేపైగా ఈవిధంగా విమర్శలకు సమాధానం చెప్పారు:- సంఘంలోనూ, గ్రామ పునర్నిర్మాణంలోనూ, విద్యా వ్యవహారాల్లోనూ, వియోజితవర్గాల్లోనూ, ప్రత్యేక ఏర్పాట్లనుగూర్చి ముస్లిం స్నేహితులు విమర్శించివున్నారు. ఆజన్మాంతము కాంగ్రెసులోవుండిన కాంగ్రెసు అర్హుడైన మహమ్మదాలీ చెప్పింది నాకు స్మరణకు వస్తోంది. అతనూ, అతనిసోదరుడు షౌకతాలీ 1920-21 లో గాంధీజీ వుద్యమాన్ని ప్రారంభించటానికి కారకులు. ముస్లింజాతినిగురించి అతనికి తెలియనిదిలేదు. వాళ్ల మాతృభాషనుగురించీ అతనికి తెలుసు. అతడు ఏమిచేశాడంటే - హిందూ ముస్లిం విభేదాలు, అల్లరులు పోవాలంటే సంయుక్తనియోజకవర్గాలువుండటం మంచిదని ఒక ప్రణాళికను తయారు చేశాడు. ప్రత్యేకత, విభజన ఇవే మన నాశనానికి దారితీసినవి. ఇప్పటికైనా అన్నికులాలవారు, జాతులవారు కలసిమెలసి వుండటం, కలసిమెలసి పనిచెయ్యటం, అవసరం. కాంగ్రెసు గ్రామోద్ధారణ కార్యక్రమానికి పూనుకున్నదంటే ఏ ఒక్క కులాన్నో ఉద్ధరిద్దామన్న సంకల్పంతో కాదు. గ్రామస్థులందరినీ ఉద్ధరించాలనే సంకల్పంతోనే. నేనేమంటే 'దానికి ప్రతిచెప్పటానికి సమయం కాచుకుకూర్చున్న (నవ్వు) ప్రతిపక్షనాయకుడూ, హమీద్‌ఖాన్‌గారూ, నాతోవస్తే ముస్లింలు అధికసంఖ్యాకులుగావున్న గ్రామాల్లోనే ప్రజలు ఎలాబ్రతుకుతున్నారో ఏంచేస్తున్నారో చూపిస్తా. మద్రాసు వీధుల్లోనే పాదచారుల బాటలపై దస్తాలపై ఎంతమంది అభాగ్యులు కలసిబతుకుతున్నారో, కలసి నిద్రిస్తున్నారో చూస్తూనేవున్నాం. అందరి కష్టాలూ ఒకటే. మీరుమటుకు ఉద్యోగాలు, ఉద్యోగాలని కబుర్లుచెబుతారు. ఉద్యోగాల్లోనే అధికారం ఉండకట్టుకు కూర్చున్నదనుకుంటున్నారు.

విద్యాబోధ.

మేము ఏర్పరచే విద్యాబోధ మీకు పనికిరాదని అంటున్నారు. నన్ను అడిగితే పిల్లలకు-మహమ్మదీయులు కానీండి, హిందువులు కానీండి, క్రయిస్తవులు కానీండి నాల్గు మతాలు బోధించవలసిందేనంటాను. అన్నిమతాలసారమూ ఒకటే. అందరిదేవుడూ ఒకడే. ఎవరి పూజావిధానం, ఎవరికైంకర్యం ఏదిఅయినా, అందరిలక్ష్యము భగవంతుడే. ఇదితెలిస్తే ఈస్వల్ప విషయాలకోసం మనం పోట్లాడుకోము. మనదేశంలోని ప్రతిబాలుడికి, బాలికకు, దైవచింతనా, దేశసేవాసక్తినిగరపి, సర్వమతసారాన్ని నేర్పటానికీ, మనకూ, భావితరాలకు తెలిపామంటే మనం చెయ్యవలసింది ఉండదు.

ప్రాంతీయభాష

'ప్రాంతీయభాష' అన్నమాటకు దుర్భ్రమ ఏర్పడినట్లు ఉంది. దానికి తీవ్రమైన ఆక్షేపణలు సభ్యులు తెలిపివున్నారు. ఇందులో కాంగ్రెసు, నాన్-కాంగ్రెసు అన్నదేమీలేదు. ఆయా ప్రాంతంలో వ్యవహారంలో ఉన్నభాష ప్రాంతీయభాష.

విభజనకూడదు.

"మీరు ప్రత్యేకత, ప్రత్యేకత అని అంటున్నారు. 100 ఏండ్లుగా హిందువులు, ముస్లిములు, క్రయిస్తవులు అంతా ఒకేవిధమైన విద్య నభ్యసించారు. ఒకరకమైన డిగ్రీలుపొందారు. ఒకేవిధమైన వృత్తులు చేస్తూవచ్చారు. ఇకముందుగూడా వేరువిధంగా జరుగదు. విద్య ప్రత్యేకంగా ఉండాలి. ప్రతిదీ ప్రత్యేకం ఉండాలి. ప్రతిదీ మాకు వేరుగా అప్పగించాలి. అంటే ఇది ఈప్రపంచంలో సాధ్యమయ్యేదా? ఎవరైనా చెయ్యగలరా అని అడుగుతున్నాను.

వివిధమతాలవారి అవసరాలు ఈనాడే రాలేదు. అయితే ఈ వైమనస్యాలుమాత్రం ఇంతగాలేవు. ఈ అధోగతి ఉద్యోగాలవల్ల పదవులవల్ల వచ్చిపడిందే. ప్రతివారుగూడ నా కులం, నా మతం అని చెబితే అంతంఎక్కడ? ప్రతివారు మాకు ప్రత్యేకం మాకు ప్రత్యేకం అంటే ఉన్న ఉద్యోగాలన్నీ ఎన్ని? అది సరేనా? ఇప్పుడు ఇందరికీ ఒకేవిధమైన పరిపాలనఉంది. న్యాయనిర్వహణ ఉన్నదంటే హిందువులూ, ముస్లింలూ, క్రయిస్తవులు అయిన జడ్జీలు వున్నారు. వీరు హిందువు, వీరు ముస్లిం, వీరు క్రయిస్తవులు అనే పక్షపాతంలేకుండా వారు న్యాయపరిపాలన చేస్తున్నారు. పరిపాలనాధికారులూ అంతే చేస్తున్నారు.

గ్రామోద్ధరణ - ఖద్దరు.

గ్రామ స్వాతంత్ర్యం ఏమిటి. గ్రామోద్ధరణ ఏమిటి. ఖద్దరుపనిమిటి-ని ఇస్మాయిల్ గారు విమర్శించారు. ఈస్కీము అమలుచేసేవరకు. మీతీర్పును నిగబట్టుకోండని మీ సహకారంతోనూ, మీ సౌమనస్యంతోనూ, దీన్ని సఫలం చెయ్యాలని చూస్తున్నాను, కొంత ముందుకుపోనివ్వండి అప్పుడు చూసుకుందాం. ఏప్రెల్‌నాటికి ఈఫిర్కాలన్నీ ఎల్లా వుంటాయో చూద్దురుగాని. ఎంత అభివృద్ధి జరుగుతుందో చూడవచ్చు.

పెట్టుబడులుగా ఎంచండి.

ఇంతంత మొత్తాలు వీటక్రింద ఎందుకు అని ఆక్షేపించారు. అర్థికశాస్త్ర సూత్రాలకు విరుద్ధమని అన్నారు. ఈసంగతులన్నీ ఆలోచించకుండా గ్రుడ్డిగా చెయ్యలేదు. ఒకనిధిని ప్రత్యేకపరచి, అవసరమైనపుడు తీసుకోవడానికి ప్రత్యేకపరచిన మొత్తమిది. స్కీము అమలుఅవుతుంటే అవసరంకొద్దీ అందులోంచి తీసుకోవచ్చు. దీనిసంకల్పాన్ని సరిగ్గా చాలామంది సభ్యులు గ్రహించినట్లులేదు. నేను స్కీము తయారుచెయ్యమని చెప్పడంతోనే [illegible] వారు తయారుచేశారు. అవుద్యోగి ఊరూరూవెళ్ళి, సంగతులు విచారించి మరీ ఈస్కీమును తయారుచేశారు. ఈడబ్బు తీసుకుపోయి యెక్కడో పారవెయ్యడంలేదు. ఒకకోటి వడకటానికి, ఒకకోటి చేనేతకు, ఒకకోటి ఇతర గ్రామపరిశ్రమలకు. యిది పెట్టుబడిస్కీము అనే పరిగణించాలి. రాట్నాలకు ప్రతి యితర అనుబంధ అవసరాలకు డబ్బు ఖర్చుపెడతాం. ఛిన్నభిన్నమై శిథిలమైపోయిన గ్రామాలన్నీ నూతన ఉత్తేజంతో అలరారటానికి ఈ ప్రణాళికను తలపెట్టాం. ఇంతకాలం వీటిని నిర్లక్ష్యంచేశాం. గ్రామోద్ధరణనుగూర్చి ఒక మహాపురుషుడు ఇంతకాలం బోధిస్తూవచ్చాడు. ఇప్పుడు అది ఆచరణలోపెట్టే అవకాశంవచ్చింది. ఉద్యోగుల జీతాలక్రింద వెచ్చించేది 6 లక్షలు మాత్రమే. సబ్ పెన్షన్లక్రింద ఇచ్చేది దాదాపు 30 లక్షలుమాత్రమే. ఈ పెట్టుబడి మళ్ళీ మనం వసూలుచేస్తాం.

వస్తువినిమయపద్ధతి.

కరెన్సీద్వారా పరదేశాలకు మనభాగ్య మెంతపోతోందో మీరు గమనించాలి. ఈస్కీము అమలుచేస్తే కరెన్సీతో నిమిత్తంలేకుండా చెయ్యవచ్చు. స్వయంపోషక విధానంద్వారా కరెన్సీసమస్యను పరిష్కారం చెయ్యవచ్చు.

గ్రామపరిశ్రమలు.

గ్రామపరిశ్రమలనుగూర్చి విజ్ఞానులూ, దక్షత గలవారు అయిన కార్యదక్షులు ప్రణాళికను తయారు చేస్తున్నారు. గ్రామాలకు ఏమికావలిస్తే అదిఅక్కడే తయారుకావాలి. ప్రజాధనం వృథాచెయ్యం. ప్రతిదమ్మిడీకి లెక్కచెబుతాం. ఒక్క కానీ ఖర్చుపెట్టాలంటే జాగ్రత్తగా ఆలోచించి ఉద్యోగులు ఖర్చుపెడుతారు.

ఇంటింటికి రాట్నం.

గ్రామాల్లోఉన్న జనాన్ని మూడు రకాలుగా విభజించాము. ఆయాఫిర్కాలలో ప్రతియింటికీ రాట్నం యిస్తాము. రాట్నం కొనగల కుటుంబాలు, సగం ధర ఇవ్వగల కుటుంబాలు, ఏమీ ఇవ్వలేని కుటుంబాలు అని. పేదవాళ్లయినా సంపాదించుకొనగలిగేస్థితికి వచ్చాక ఆడబ్బు వసూలుచేస్తాం. ఇది పెట్టుబడి క్రిందే వస్తుందికాని మరొకటికాదు. తర్వాత గ్రామపరిశ్రమల ప్రణాళికప్రకారం ఇక్కడవుండే ప్రతిడిపార్టుమెంటూ గ్రామాల్లోకి వెళ్లిపోవలసిందే. ప్రజకు సహాయంచెయ్యాల్సిందే. గ్రామాలను ఉద్ధరించవలసిందే. గ్రామారోగ్యాన్ని బాగుచెయ్యటానికి ప్రణాళికలు ఉన్నాయి. ఆసుపత్రుల నెలకొల్పాల్సిందే. ఇంతవరకూ నేనూ అంతధైర్యంగాలేను ఇప్పుడు నాకూ ధైర్యంవచ్చింది. మన ప్రయత్నాలను మనమే నాశనంచేసుకోగల విపరీత ప్రజ్ఞగలవాళ్లం మనం.

రాష్ట్ర ఆహారస్థితి సంపకం.

ఇక రాష్ట్ర ఆహారస్థితి పరిశీల్దాము. జీవితప్రమాణం అనుదినము పెరిగిపోతుందేమని పెరిరీగారన్నారు. దీనికి కారణం మిర్చి, నూనె, ఉల్లిపాయలు మున్నగువరల హెచ్చుదలమే. అన్నివస్తువులకు ధరలు కంట్రోలుపెడితే నెగ్గలేము. కాని అవసరమైన సందర్భంలో కంట్రోలులోకి తేవడానికి ప్రయత్నిస్తాము.

గ్రామసంఘాలు.

ఇక గ్రామసంఘాలలో మైనారిటీలకు న్యాయం జరగలేదనీ, ప్రాతినిధ్యం సరిగా జరగలేదనీ, ఆక్షేపించారు. అన్ని కులాలవారికీ తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలసి కలెక్టర్లకు ఉత్తర్వులు యిచ్చాము.

వస్త్రసమస్య.

నేనిమధ్యన కోయంబత్తూరు వెళ్లినప్పుడు మిల్లు యజమానులను, కార్మికులనుగూడా కలుసుకొని ఈ సమస్యను అవగాహన చేసుకున్నాను. ఈ సమస్యను ఎల్లా పరిష్కరించాలో గనుకున్నాను. లోటు ఎక్కడుందో తెలుసుకున్నాను. పేదవారికి తగినంత బట్ట ఎల్లా లభింపచెయ్యటమా అని అప్పటినుంచి మేమంతా ఆలోచిస్తున్నాము.

రోడ్లవిధానం.

ఇక రోడ్ల ప్రణాళికను మట్టిపెడుతున్నామన్న విమర్శలకు ఆధారంలేదు. రోడ్లుస్థితి అధ్వాన్నంగాఉన్నదనీ, స్థానికసంస్థలు బాగా బాగుచేయించవలసి ఉన్నదనీ ప్రభుత్వానికి తెలియకపోలేదు. ఇర్రిగేషను ప్రాజెక్టులు అత్యవసరమైనవి. పైకి తీసుకరావలసినంతవరకు ఈ రోడ్లస్కీము కొంతెంవెనకపెట్టాము. రాష్ట్రమంతటగూడా నిర్లక్ష్యంచేసిన ప్రాంతాలు ఉన్నవి. గ్రామాలకు రస్తాలుఉన్నవి. వాటివిషయమై ప్రభుత్వం శ్రద్ధవహిస్తారు.

ఇర్రిగేషను ప్రాజెక్టులు.

ఇక ఇర్రిగేషను ప్రాజెక్టుల విమర్శం చూద్దాము. తుంగభద్రాప్రాజెక్టు ఒక్కటివస్తే రాయలసీమ అవసరాలు తీరిపోతాయని ప్రభుత్వంవారు అనుకోవడంలేదు. పెన్నేరు, కుముద్వతి మున్నగు ప్రాజెక్టులగూర్చి ఎన్ని ఆటంకాలువున్నా వెంటనే చర్య తీసుకొని ప్రయత్నిస్తారు.

మద్యనిషేధము.

మద్యనిషేధం రాష్ట్రమంతటా అమలుచెయ్యాలేదని ముస్లింలీగు సభ్యులు చాలా కలతచెందారు. ఇస్మాయిలుగారు ఇతరసభ్యులు ప్రతిపక్షస్థానంలో ఉండుటవల్ల, ఆదాయం ఖర్చు వివరాలు తెలియక అల్లా కబుర్లుచెప్పారు.

"అసలు ఈపిరాది ఏమిపెట్టక అంతా వచ్చేపనే పెట్టమనిగూడా" కొందరు మా మంత్రులలో నే అన్నారు. కాని అంతా ఆలోచించి యుక్తమైన విధంగానే కర్తవ్యాన్ని పాలించాం. కోయంబత్తూరు, బళ్లారి, అనంతపురం, కర్నూలు మండలాల్లోగూడా పెట్టడానికి నిశ్చయించాం.

కోయంబత్తూరుకో కార్మికులు త్రాగి, బుర్రపోయి పట్టిపరుగక, నాకర్లమొదుటే పీకలు కత్తరించుకున్నారు. దీనికి బాధ్యులెవరో నాకుతెలుసు. అప్పుడే మద్యనిషేధాన్ని అమలుచేద్దామనిపించింది. తగిన బందోబస్తులేక దిగకున్నాను. ఇప్పుడు అవకాశం చిక్కింది.

కొత్తపన్నులు

ఇందువల్ల వచ్చేలోటును అమ్మకాలపన్ను హెచ్చించి, వ్యవసాయాదాయంపై పన్నువేసి భర్తీచెయ్యదలిచాము.

ఇక అమ్మకాలపన్ను క్రింద, ఆ ప్రాంతాల్లో విధించదలచాము, ఈవిధంగా మద్యనిషేధమంటే కలత చెందినవారిని తృప్తిపరచదలిచాము. వీరైతే రాష్ట్రమంతా పెట్టడానికి ఎప్పుడూ సిద్ధంగానేవున్నాను.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి.

ఫిర్కాలలో విద్యుచ్ఛక్తి పెడుతున్నాము. మోటబావులలోని నీరు ఎత్తడానికి విద్యుత్తువల్ల వ్యవసాయానికి వినియోగించదలిచాము.

విద్యా సంస్కరణ

విద్యా విధానాన్ని పూర్తిగా మార్చాలి. విశ్వవిద్యాలయాల నిజమైన సేవాసంస్థలుగా విద్యార్థులకు ప్రయోజనకరమైన సంస్థలుగా మార్చాలి. ప్రయిమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు హెచ్చించాము.

హరిజనాభ్యుదయనిధి.

హరిజనులకు ఏర్పరచిన కోటిరూపాయలు ఎల్లా ఖర్చుచెయ్యదలచారు అని ప్రశ్నించారు. అందరికీ పంచితే ఒకరు రూ 1-4-0 వస్తుందని ఇస్మాయిల్‌గారన్నారు. ఇది పప్పు బెల్లాలలాగ పంచిపెట్టడానికి ఏర్పాటు చెయ్యలేదు. దీనికు అనేక స్కీములు ఆలోచనలోఉన్నవి. నేను రెవిన్యూమంత్రిగా ఉండగానే యీస్కీము ముసాయిదా తయారైంది.

ఒక బ్రాహ్మణ ఇల్లు, ఒక హరిజన ఇల్లు, ఇంకొకరి మరోఇల్లు ఈవిధంగా గ్రామం నిర్మాణంకావాలి. హరిజనవాడలు అనేవి సాధ్యమైనంతవరకు వుండరాదు. అందరికీ ఒకేఆసుపత్రి ఒక పాఠశాలవుండాలి.

పతితులైన హరిజనుల ఉద్ధరించడమే మహత్కార్యం. గాంధీజీవెళ్లి వారివాడలలోనే నివసించాలంటున్నారు. హరిజనుల దీనస్థితిని ఆలోచించండి. వారిని మనుష్యులలా చూడండనిమాత్రం కోరుతున్నాను.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3—0—0.

ఆరోగ్యసుధ సమస్త వెగ నవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M.S. M. RY.)



శాస్త్రీయమైన
భృంగామలక తైలం
కల్పాశ్రమము :: నెల్లూరు

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.